THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 70 • హైదరాబాదు 14 మార్చి, 1965 ఆదివారం 6 పేజీలు 10 పైసలు • స్థాపితం: 1926 రి. నెం. 92

పెకింగు భక్తులకు యస్. యస్. పి. అండ

ఎర్నాకులమ్, మార్చి 18

గతవారం జరిగిన ఎన్నికలలో అధిక స్థానాలు గెలుచుకున్న అతివాద కమ్యూనిస్టులను మంత్రి వర్గం ఏర్పాటు చేయవలసినదిగా కోరాలని కేరళ గవర్నర్‌కు సంయుక్త సోషలిస్టు పార్టీ నేడొక విజ్ఞప్తిని చేసినది. ఎన్నికల అనంతర పరిస్థితిపై చర్చలు జరిపేందుకు నేడిక్కడ సమావేశమై యస్. యస్. పి. సభ్యులు, అవసరమైతే కమ్యూనిస్టులకు తమ పార్టీ మద్దతునీయగలదని కూడా పేర్కొన్నారు. కేరళ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో ఈ వర్గం 18 స్థానాలు గెలుచుకున్నది.

శ్రీ జనకల్పవల్లి

అను

ప్రసూతి శిక్షణ గ్రంథం

తయారై సిద్ధముగా నున్నది

వెల రూ. 7-50 పోను ఖర్చులు ఉచితం

కొండా శంకరయ్య

సికింద్రాబాద్.

(Kuchi)

గ్రామీణప్రాంతాలలో ఇతోధికంగా వైద్యసదుపాయాలకల్పన

4వ పంచవర్షప్రణాళికలో ప్రత్యేకశ్రద్ధచూపబడేఅవకాశం

మంత్రి శ్రీ శివరామప్రసాద్ ప్రకటన:

రు. 14కోట్లకుపైగా 1965-66 ఆరోగ్య, వైద్యశాఖపద్దులకు రాష్ట్ర అసెంబ్లీఆమోదం

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18

నాలుగవ ప్రణాళికా కాలములో గ్రామీణ ప్రాంతాల్లో ఇతోధికంగా వైద్యసదుపాయాలు కలగించటానికి ప్రత్యేకశ్రద్ధ చూపించబడుతుందని వైద్య, ప్రజారోగ్యశాఖామంత్రి శ్రీ వై. శివరామప్రసాదు నేడు శాసనసభలో హామీయిచ్చారు.

వైద్యం, ప్రజారోగ్యం పద్దులపై చర్చకు మంత్రి జవాబిస్తూ పిల్లలకుపుట్టకుండా ఆపరేషన్‌లుచేసిన ప్రయివేటు డాక్టర్లకు పురుషులకు ఆపరేషన్‌చేస్తే పదిరూపాయలకొద్దీ, స్త్రీలకు ఆపరేషన్ చేస్తే ఇరవై రూపాయలకొద్దీన ఇస్తామని ప్రకటించారు.

జి. సి. ఐ. యమ్. కోర్సు

జి.సి.ఐ.యమ్. విద్యార్థులకు ఒక సంక్షిప్త కోర్సు (డి. ఎమ్. ఎస్.) మద్రాసులో ఉన్నట్లు ఇక్కడ కూడా ప్రవేశపెట్ట సంకల్పించామని, దీనికి అనుమతికోసం ఇండియన్ మెడికల్ కౌన్సిలుకు ప్రాశాయనిమంత్రితెలియచేశారు. మంత్రి తన ఉపన్యాసములో ఇంకా ఈక్రింది విషయాలు తెలియచేశారు.

"నయంకానటువంటి క్షయవ్యాధి కేసులను వార్డుల్లోవుంచి అప్పుడే టి.బి; వ్యాధి ప్రారంభమైన వారికి ప్రవేశం నిరాకరించేశాన్నా అ నయంకాని కేసులను బయటపెడుతుంటటం మంచిదని ఒక అభిప్రాయం వుంది. దీన్నిపరిశీలించి అవసరమైన చర్యతీసుకొంటాం. ప్రతి గ్రామానికి మంత్రసానిని ఏర్పాటు చేయటం కష్టం, కానీ వీలైనంతమందిని ఎక్కువ చేస్తాం.

సిబ్బందికి యూనిఫారం

అసుపత్రి ఉద్యోగులకు ఇక ముందు నుంచి మాత్రం యూనిఫారం దుస్తులు సరఫరా చేస్తాం. నగరంలో ఎక్కువ డబ్బు ఖర్చుచేస్తున్నామంటే డాక్టర్లు తయారయ్యే అసుపత్రిలో కాలేజీలు నగరములోనే వుంటాయి కాబట్టి ఇది తప్పదు. లేడీ డాక్టర్ల కొరత వాస్తవమే. వారు గ్రామాలకు వెళ్ళటానికి కావల్సిన సదుపాయాలు కలుగచేస్తాం. ఆంధ్ర తెలంగాణాల మధ్య జీతాల గ్రేడ్లు విషయములో తేడా వున్నవిషయము నిజమే; దానిని పరిశీలించాల్సి వుంది.

ఇప్పుడు విజయవాడలో వున్న అసుపత్రిని ఇ. ఎస్. ఐ. వారికిచ్చి గుణదలలో పెద్ద అసుపత్రి నిర్మించాలనే ఆలోచనవుంది. త్వరలో నిర్ణయం జరుగుతుంది. యునానీ, ఆయుర్వేద వైద్యులకు వేరేబోర్డుల నియామకం త్వరలోనే జరుగుతుంది.

సమితులకు గ్రాంటు

రాష్ట్రం కేటాయించే డబ్బు జిల్లా పరిషత్తులకివ్వకుండానేరుగానమితులకే యిచ్చే విషయం ఆలోచనలో వుంది. వైద్య సదుపాయాల విషయములో వివిధ ప్రాంతాల మధ్య అసమానత లుంటే అది ఇదివరకటిచరిత్ర. ఇప్పుడు అందరికీ సమానముగానే ఇస్తున్నాం.

ఆర్. టి. సి. బస్సుల్లో కూడా 'X' మార్కు!

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18

ఆర్. టి. సి. బస్సులలో పొగత్రాగటాన్ని గట్టిగా నిషేధించటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తున్నదని ఒకసభ్యుని ప్రశ్నకు మంత్రి శ్రీ గురుమూర్తి యిచ్చిన సమాధానంపై బస్సులలో అమేరకు బోర్డుపెట్టవలసిన అవశ్యకతను గురించి పలువురుసభ్యులు సూచనలు చేశారు.

యింగ్లీషుతోపాటు, హిందీ, తెలుగు, ఉర్దూ భాషలలోకూడ ఈ గమనిక వ్రాయాలని కొందరుసభ్యులు ఎవరికి తోచింది వారు సూచించగా శ్రీ రాంగోపాల్ రెడ్డిలేచి, 'ఏ భాషరానివారు కూడా చాలామంది ఉన్నారు అందువలన వారికి తెలిసేవిధంగా సినిమాలలోవలె ఒకసిగరెట్ బొమ్మనువేసి దానిమీద ఇంటు(X)మార్కుపెడితేబాగుంటుందని' అన్నారు.

"హౌస్ సర్జన్ల అలవెన్సు పెంచాలి": శ్రీతెన్నేటిసూచన

అంతకముందు శ్రీ తెన్నేటి విశ్వనాథం (నే. డె) ప్రజాఆరోగ్యం, వైద్యము పద్దులపై చర్చను కొనసాగిస్తూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే హౌస్ సర్జన్‌లకు ఎలవెన్సు పెంచమని కోరారు. వారికి నెలకు 120 రూపాయలు మాత్రమే ఇవ్వటం సరిపోదని వారు కోరిన 200 రూపాయలుఇవ్వటము ఏమంతఎక్కువకాదని చెప్పారు కాలూకా ఆసుపత్రుల్లో స్త్రీ డాక్టర్లకు ఎక్కువ సదుపాయాలు కల్గి చిన్నట్లయితే ఈ ప్రాంతాల్లో వారు పనిచేయటానికి సులువవుతుందని చెప్పారు.

ఆయుర్వేద కాలేజీభవనం నిర్మాణములోనంచేసిన కేటాయింపు ఎందుకు మాయమయిందని ప్రశ్నించారు. ఆయుర్వేద యూనానీ మందులకు వేర్వేరే బోర్డులు నియమించాలని సూచించారు.

ఆస్పత్రుల వ్యవహారాలు పరిశీలనకు కమిటీ

ఆసుపత్రుల వ్యవహారాలను పరిశీలించటానికి ఒక కమిటీ వేయాలని సూచించారు. శ్రీమతి శాంతాబాయి (శాం)తన నియోజక వర్గంలో ప్రసూతి సౌకర్యాలులేవని చెప్పారు. ప్రతి తాలూకాకు భవనాలకోసం వేలకొలది ఖర్చుచేయటం అనవసరమని, ఒక్కగుడిసెవేసి నాలుగు మంచాలువేసైనా ప్రతి తాలూకాకు ఒక వైద్యాలయాన్ని పెంపొందించాలని కోరారు.

శ్రీ పి. సిద్ధయ్యవాయుడు (శాం) తన చిన్నతనంలోగూడూరు తాలూకా పెద్దాపాడ్ క్వార్టర్సు ఆసుపత్రి ఎలావుందో ఇపుడూ అలానేవున్నందుకు చింత వెలిబుచ్చారు. క్షయవ్యాధులు సోకి నయంకాని స్థాయికి చేరుకొన్నాకూడా వానిని ఆసుపత్రిలో తీసుకొనే విధానాన్నవలంబించాలని కోరారు

కుటుంబనియంత్రణ గురించి మీద ప్రజల్లో ఎక్కువగా ప్రచారముచేయవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు. శ్రీ వందేమాతరం రాంచంద్రరావు (నే. డె.): వైద్యసౌకర్యాలు కలుగచేయటంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాలమధ్య అసమానతలున్నాయని వాటిని తొలగించటానికి కృషిచేయాలన్నారు.

శ్రీఅనం సంజీవ రెడ్డి(శాం) కుటుంబనియంత్రణ విధానం ఎక్కువగావిస్తృతి చెందటానికి ఆపరేషన్‌లు చేయించుకొనే వారికి కొంతనగదు చెల్లించే విషయం ఆలోచించాలని కోరారు. గర్భవిచ్ఛిత్తిని చట్టబద్ధం చేయాల్సిన అవసరాన్ని గురించి ఆలోచించాలని అభ్యర్థించారు.

ఒక కాంగ్రెస్ సభ్యుడు మాట్లాడూ మెడికల్ కాలేజీల్లో ప్రవేశానికి సుమతియిచ్చినవుడే వారు గ్రామాల్లో పనిచేయాలనే నిబంధనపెట్టి చేర్చుకొన్నవుడే డాక్టర్లకొరత తీర్చుకోగలమని అన్నారు.

కమ్యూనిస్టులకు విరుద్ధంగా దవియత్నాంలో సంఘర్షణ

తప్పదని ప్రధాని పున్‌హోక్వాల్ ప్రకటన

సైగాన్, మార్చి 18

కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఒక సంపూర్ణ సంఘర్షణను తేవడిసే కార్యక్రమాన్ని వివరిస్తూ కమ్యూనిస్టులను నిరోధించాలంటే వారిని ఓడించడమే ఏకైక మార్గమని దక్షిణ వియత్నాం ప్రధానమంత్రి ప్రకటించారు.

అమెరికా సైనికాధ్యక్షుడు జనరల్ హెరాల్డుజాన్సన్ దక్షిణ వియత్నాంలో ఒక వారంపాటు పర్యటించి అమెరికాకు మొన్ననే తిరిగివచ్చిన వెంటనే ఈ ప్రకటన వెలువడింది.

ఇక్కడికి అదనపు దళాలు పంపవలసిందని అమెరికన్ అధికారులకు చేసిన విజ్ఞప్తిని జనరల్ జాన్సన్ అమెరికా ప్రభుత్వానికి అందజేశాడు.

అమెరికన్ స్థావరాలను పరిరక్షించడానికి 15-20వేల మధ్య వుండేట్టు అమెరికన్ సైనికదళాన్ని పంపవలసిందని ఈ అధికారులు తమ విజ్ఞప్తిలో ఒక ప్రణాళికను సూచించారు.

ప్రభుత్వ పాలసీని వివరిస్తూ ప్రధాన మంత్రి పున్ హో క్వాంత్ ఇలా అన్నారు-"శత్రువుపజాల నుండి బలమైన పరిమటనవస్తే యుద్ధము చేసెదిమేము ఒక్కరమే కాదు. మా న్యాయమైన ఉద్యమాన్ని ప్రపంచం మొత్తం అర్థంచేసుకొంటుంది. కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ప్రారంభించే కార్యక్రమంలో సైన్య సంస్కరణ, పోలీసు దళాల విస్తీరణత, యువకవీరుల పంక్తులలో కావలసినంత వృద్ధి. ఉత్తరవేడియో కమ్యూనిస్టులు, సైనికుల కుటుంబాలకు సహాయం వగైరా వుంటాయి".

—....

మద్రాస్ అసెంబ్లీనుండి డి. యం. కె వాకౌటు

మద్రాస్, మార్చి 18

సభనుండి నిష్క్రమించవలసినదిగా తమ పార్టీ సభ్యుడు శ్రీకృష్ణమూర్తిని శాసన సభ అధ్యక్షుడు శ్రీ చెల్లపాండ్యన్ ఆదేశించినందుకు నిరసనగా మద్రాస్ అసెంబ్లీలో డి. యం. కే. సభ్యులు నేడు వాకౌటుచేశారు.

శ్రీ పోతుల గున్నయ్య (శాం) వైద్యశాఖ పద్దుకు మరో కోటి రూపాయలు కేటాయించాలని కోరారు. అసుపత్రులలో డబ్బిస్తేగాని ప్రవేశం దొరకటం లేదని అన్నారు. మొగడాక్టర్లకన్నా స్త్రీ డాక్టర్లను నియమించటానికే ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు. మందులపై పన్నులు రద్దు చేయాలని అన్నారు.

శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు (కమ్యూ) చర్చను మగిస్తూ మందుల పేరుమీద చట్టాన్ని సవరించినవుడే మందులతయారీలో గుత్తాధిపత్యంతగ్గి మందులు చవుకగా దొరకటానికి అవకాశము కలుగుతుందని చెప్పారు. హౌస్‌సర్జన్‌లకు అలవెన్సు 200రూపాయల మేరకు పెంచాలనే కోర్కెను బలపర్చారు.

ఎమ్. బి. బి. యస్. విద్యార్థులకు ప్రవేశపరీక్ష రద్దుచేసి పాతపద్ధతినే కొనసాగించాలని సూచించారు. వైద్యం, వైద్యవిద్యాభివృద్ధికి ఒక సమగ్రమైన ప్రణాళికను రచించాలని కోరారు. మంత్రి జవాబుఅనంతరం పద్దులను సభవారు ఆమోదించారు.

"కార్మిక ఆస్పత్రులపై సవతి తల్లి ప్రేమ"

బి. హెచ్. నాగేశ్వరరావు (శాం) ఏ.ఎస్.ఐ. కార్మిక ఆసుపత్రులపైన ప్రభుత్వము సవతితల్లిప్రేమ చూపుతోందని ఆరోపించారు. దెబ్బలు తిన్న కార్మికులకు సత్వపరిహార చాలా తక్కువగావున్నదని అన్నారు ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేటు ప్రాక్టీసు రద్దు చేయాలని సూచించారు. కె. అప్పారావు (శాం) బందరు వైద్యాలయ భవనాన్ని పునర్నిర్మించటానికి రెండు లక్షల రూపాయలు కేటాయించినందుకు మంత్రికి కృతజ్ఞత తెలియచేశారు.

తాలూకా ఆసుపత్రికి సగటున మందులకోసం 900 రూపాయలు మాత్రమే ఈ సంవత్సరములో ఖర్చు చేయటం కోచనీయమని అన్నారు. బి. రాములు (శాం) నిజామాబాదులో వైద్య కళాశాలను స్థాపించవలసిన కొన్నందుకు కృతజ్ఞత తెలియచేశారు. 16లక్షల జనాభాగల కరీంనగరజిల్లాకు మందులకోసం 75 వేల రూపాయలు మాత్రమే కేటాయించటం కోచనీయమని విమర్శించారు.

నంబూద్రిపాదుకు కేరళ గవర్నర్ లేఖ

త్రివేంద్రం, మార్చి 18

అతివాద కమ్యూనిస్టులుకేళళ్రదత దృష్ట్యా నిర్బంధించబడినందున కేరళ అసెంబ్లీకి ఎన్నికయినటువంటి ఈ వర్గీయులు 29 మందిని విడిచిపెట్టే వరకు కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి శ్రీ యి. యం. యస్. నంబూద్రిపాద్‌కు తెలియ జేశారు.

తమ నాయకుని ఎన్నుకోనేందుకు 16వ తేదీన త్రివేంద్రంలో జరుగవలసియున్న సమావేశంలో పాల్గొనేందుకు జైలులో ఉన్నటువంటి అతివాద కమ్యూనిస్టులకు అవకాశం కల్పించేందుకుగాను తగు చర్యలు గైకొనవలసినదిగా నిన్న శ్రీ నంబూద్రిపాదు వ్రాసిన లేఖకు సమాధానమిస్తూ శ్రీ గిరి ఈ విషయం తెలియజేశారు.

ఈ సమావేశంలో ఎన్నికయిన నాయకుడు మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసిన విషయం చర్చించడానికి 16 వ తేదీన గవర్నర్‌ను సందర్శించగలరని కూడా శ్రీ నంబూద్రిపాద్ తమలేఖలో తెలిపియుండిరి. అయితే, జైలు నియమావళికి లోబడి డిటెన్యూలను నంబూద్రిపాద్ కలుసుకొనవచ్చునని వారితో చర్చలు జరుపవచ్చునని గవర్నరు స్పష్టీకరించారు. కానీ నంబూద్రిపాద్ మాత్రము పోలీస్ అధికారులు దెగ్గరలేకుండా తాము డిటెన్యూలతో మాట్లాడేఅవకాశం యివ్వాలని అడిగియుండిరి.

నంబూద్రిపాద్‌కానీ లేక అతివాదుల ప్రతినిధి మరొకరుకానీ మంత్రివర్గ నిర్మాణం విషయంలో చర్చలు జరుపదలుస్తే 15వ తేదీ సోమవారంలోగానైనా తమకు జవాబు అందాలనికూడా కేరళ గవర్నర్ ఈ లేఖలో స్పష్టీకరించారు.

అదృశ్యమైనటువంటి డిప్యూటీ రిజిస్ట్రార్ హత్య చేయబడ్డారా?

కాకినాడకు చెందిన శ్రీ ఎం. వెంకటసుబ్బయ్య విషయంలో శ్రీ వావిలాల అనుమానం

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18

కాకినాడసహకారసంఘాల (ఆడిట్) డిప్యూటీరిజిస్ట్రార్ కాకినాడసహకార సంఘం లెక్కలతనిఖీచేసి పెక్కులోపాలు కనుగొనడంవల్ల హత్యచేయబడినాడనే అనుమానాన్ని రాష్ట్ర అసెంబ్లీలో అనేకమంది సభ్యులు నేడు వెల్లడిచేశారు.

ప్రముఖ ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకొనదానికి యిచ్చిన సమాధానములో కాకినాడ సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఎం. వెంకటామయ్య 1963 అక్టోబర్ 30 వ తేదీను డి అదృశ్యులైనారనీ సి. ఐ. డి. క్రైంబ్రాంచి పోలీసు విశ్వవిద్యాలయాలు చేసినా యింతవరకు అతని జాడ తెలియరాలేదని హోం మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ సమాధానమివ్వటంతో సభ్యులు ఆందోళన ప్రశ్నల వర్షం కురిపించారు.

సహకార సంఘ లెక్కల తనిఖీ చేసిలోపాలు పట్టుకొన్నందువలననే అతను హత్యచేయబడినాడనే ఆరోపణపై వచ్చిన పెక్కు అనుమానప్రశ్నలకు సమాధానమిస్తూ పోలీసు దర్యాప్తులో లభించిన భోగట్టాను బట్టి అలాంటి అనుమానాలకు ఆధారం లేదని మంత్రి తెలియజేశారు.

శ్రీ వెంకటసుబ్బయ్యకు మతిస్థిమితం సరిగా లేకపోవటం తెలిసినదనీ అతడు ముందురూపాన ఆరుగురు మద్రాస్‌లో చికిత్స పొందారనీ, మతి స్థిమితతప్పి అయన అకస్మాత్తుగా ఎటో వెళ్ళారనీ అయన జాడ తెలియలేదనీ మంత్రి అన్నారు. శ్రీ వెంకటసుబ్బయ్య ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉండేవారనీ దరాప్తు తెలపుతున్నదనీ సహచరులతో కూడా ఆయనకి సత్సంబంధాలనే ఉన్నవనీ అతనికెవరూ శత్రువులేరనే విషయం కూడా తేటతెల్లమైనదని శ్రీ అలీఖాన్‌గారు చెప్పారు. వెంకటసుబ్బయ్య అదృశ్యమయిన కొంతకాలానికి సముద్రపు ఒడ్డున ఒక శవం దొరికినది. పరీక్ష చేయగా అది యెరోప్రీ మృతదేహమని తేలినదని మంత్రి అన్నారు.

ఈ అధికారి హత్య చేయబడినాడనే అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు జరిగినా విచారణ జరగలేదని తెలుస్తున్నదని శ్రీ వావిలాల వాదించగా అలా అనుమానించడానికి ఆస్కారము లేదనీ అతడు పూర్వం కొన్ని రోజుల క్రితమే శ్రీ వెంకట సుబ్బయ్య మద్రాసులో "ఎల్సెటుసిస్"కు శస్త్ర చికిత్స చేయించుకొనినట్టు తెలియవచ్చినదనీ మద్రాస్ వైద్యుడు కూడ శ్రీ వెంకట సుబ్బయ్య తమవద్ద చికిత్సపొందే రోజులలో మతి స్థిమిత లేని వానిగా కనుపించినట్టు తెలియజేశారని అన్నాడు.

మతి స్థిమితంలేని వారికి అవ్వాదికే చికిత్సఇవ్వగలిగానీ, "ఎల్సెటుసిస్"కు శస్త్రచికిత్సకు దానికి సంబంధమేమిటని వావిలాల ప్రశ్నించారు.

(మిగతా చివరి పేజీ 6 వ కాలంలో)

టిబెట్ కాందిశీకుల పిల్లల విద్యకు 48 లక్షల ఖర్చు

న్యూఢిల్లీ, మార్చి 18

టిబెట్ కాందిశీకుల పిల్లల విద్యా సౌకర్యంకొరకు 1964-65 సంవత్సరం భారతప్రభుత్వం 48 లక్షల 63 వేల రూపాయలు ఖర్చుపెట్టినట్టు తెలుస్తున్నది.

రూపాయలనామమాత్రం కేటాయింపు జరిగింది.

65-66 లో మరో రెండు సహకార ముద్రణాలయాలను ఏర్పాటు చేయటానికి ఇప్పటికే ఏర్పరచిన సంఘాలకు ఇంకా సహాయం చేయటానికి 84 వేలు కేటాయింపు జరిగింది.

(మిగతా చివరి పేజీలో)

పైలట్ పథకాలు లేనిచోట్ల 20 సహకార వ్యవసాయ సంఘాలు

— అసెంబ్లీలో మంత్రిశ్రీపి.వి.వివరణ

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18

వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని పైలట్ పథకాలకు చెందనిప్రాంతాల్లో 20 సహకార వ్యవసాయ సంఘాలు వ్యవస్థీకరిచటానికి తలపెట్టబడినవని నాలుగు జిల్లాలలో సహకార వ్యవసాయ పైలట్ పథకాన్ని విస్తరింప చేయాలని ప్రభుత్వం తలపెట్టిందని సహకార శాఖా మాత్యుల తరపున న్యాయ శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసనసభలో చెప్పడిం చారు.

సమాజంలో అట్టడుగున వున్నవారి సంక్షేమంకోసం ప్రభుత్వంచే తగిన చర్యలుతీసుకోబడుతున్నాయని, రిక్షావారు, బెస్తవారు, రజకులు తదితర సహకార సంఘాల నిర్మాణానికి సహాయం చేయబడుతుందని సహకారశాఖా మాత్యులు తరపున న్యాయ శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సహకార పద్దును ప్రవేశపెడుతూ తెలియచేశారు.

లేబరు కంట్రాక్టు సంఘాలకోసము 8.78 లక్షలు కేటాయించబడింది. 25 ప్రాథమిక లేబరు కంట్రాక్టు సహకార సంఘాలను ఒక జిల్లాస్థాయి సమాఖ్య సంఘాన్ని ఏర్పాటు చేయటానికి తలపెట్టబడింది.

1965 - 66 లో రిక్షా సహకార సంఘాల నేర్పాటు చేయటానికి 1.21 లక్షలు కేటాయించటానికి ఉద్దేశింపబడింది.

ఇదే సంవత్సరములో రజక సహకార సంఘాలకు 81 వేల రూపాయలు కేటాయించారు.

బెస్తవారి సహకార సంఘాలకు కూడా 16 వేల రూపాయలు ఖర్చు జరుగుతుంది.

1964 - 65 లో ఏర్పాటు చేయబడిన టాక్సిడ్రైవర్ల సహకార సంఘానికి అదనముగా 1.99 లక్షల ఖర్చు కేటాయింపబడింది.

వచ్చే సంవత్సరం కొత్తగా సరుకు రవాణా సహకార సంఘము ఏర్పాటు చేసే పథకాన్ని ప్రవేశపెట్టి వెయ్యి రూపాయల నామమాత్రం కేటాయింపు జరిగింది.

65-66 లో మరో రెండు సహకార ముద్రణాలయాలను ఏర్పాటు చేయటానికి ఇప్పటికే ఏర్పరచిన సంఘాలకు ఇంకా సహాయం చేయటానికి 84 వేలు కేటాయింపు జరిగింది.

(మిగతా చివరి పేజీలో)

ముఖ్యమంత్రిజ్ఞాపకశక్తి

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అందరికన్నా ఎక్కువ జ్ఞాపకశక్తి కలవాడనే విషయాన్ని రాష్ట్ర అసెంబ్లీలో నేడొక సభ్యుడు నొక్కివక్కాణించారు! విజయవాడ సహకార స్టోర్సు ఎన్నికలకుసంబంధించినఒక ప్రశ్నకు శ్రీ పి. వి నరసింహారావు సమాధానం ఇచ్చినప్పుడు అనేకమంది సభ్యులు శ్రీ చలపతిరావు శ్రీ రాజుల మధ్య పదవుల పంపకం జరిగినవనేవిషయము దృష్టిలోపెట్టుకొని పెక్కు అనుబంధ ప్రశ్నలువేశారు.

ఆ వివరాలేమీ తమకు తెలియవని శ్రీ వి. వి. నరసింహారావు తెలియచేయగా ముఖ్యమంత్రిగారికి అన్నీతెలుసు వారే తమయింట్లోనే రెండుపర్గాలవారిని కూర్చోపెట్టి రాజీ కుదిర్చారు. అందువలన వారు వివరాలు తెలుపడము మంచిదని శ్రీ వావిలాల కోరారు.

తగినసమాచారం తెప్పించుకొనకుండా ఉన్నపక్షముగా ప్రశ్నలకు సమాధానము యివ్వటం మంచిది కాదనుకొంటున్నట్టు ముఖ్యమంత్రి తెలుపగా శ్రీ వావిలాల మళ్ళీలేచి అధ్యక్షా: వారు అందరికన్నా జ్ఞాపకశక్తిఎక్కువ కలవారు ఈ విషయం వివరాలు వారు చెప్పగలుగుతారు. రాజీ కుదిర్చినసంగతైనా వారికి గుర్తుండదాఅని అన్నారు. అయినప్పటికీ తాము అనుకొనే విషయాలేమీ ముఖ్యమంత్రితోచెప్పించలేకపోయారు.

"ప్రైవేటు ప్రాక్టీసులు ఆపుచేయాలి"

శ్రీబి. లక్ష్మీకాంతరావు సూచన

కాంగ్రెసు సభ్యుడు శ్రీ బి. లక్ష్మీకాంతరావు ప్రసంగిస్తూ గ్రామీణప్రాంతాలలో అనుభవజ్ఞులయిన వారిని నియమించాలని సూచించారు. విద్యాభ్యాసం పూర్తి చేయగానే గ్రామాలలో నియమించడమువల్ల కొత్తగా వృత్తిలో చేరినవారు పరిపాలనానుభవము లేకుండ పనిచేయటమే కాకుండ కాలబాధ్యతలను నిర్వహించలేక ఇబ్బందులకు గురిఅవుతున్నారనీ, అందువలన నూతనముగానియమించేవారిని రెండు మూడేండ్లు జిల్లా ఆస్పత్రులలో ఉంచి ఆ తరువాత గ్రామాలకు పంపాలని శ్రీ లక్ష్మీకాంతరావు అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమయిన పరికరాలు లేనందున మామూలు రోగులను కూడ పట్టణ ప్రాంతాలకు పంపటము జరుగుతున్నదని, కనుక మెరుగైనస్థాయి మొదలగు కొద్దిపాటి పరికరాలయిన చిన్న ఆస్పత్రులకు సమకూర్చినచో పెద్దఆస్పత్రులలో కొంతరద్దీ తగ్గిందే అవకాశము కూడ ఉండగలదని అయన తెలియజేశారు.

ప్రయివేటు ప్రాక్టీసు నిరోధించవలసిన ఆవశ్యకతను వక్కాణిస్తూ, సివిల్ సర్జన్స్, స్పెషలిస్టులకు కూడా కొంతఅదనపు ఎలవెన్సు మంజూరుచేసినట్లయితే ప్రయివేటు ప్రాక్టీసును పూర్తిగా నిషేధించవచ్చునని వారు తెలియజేశారు.

కె. రాంచందారెడ్డి (కి) వైద్యశాఖ ఖర్చు అతిశయించిపోతూ పట్టణాలలోనే జరుగుతూ, గ్రామాల ప్రజల ఎడ నిర్లక్ష్యము చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. అన్ని పెద్దఆసుపత్రులకు ఒకే స్థాయిలో ఖర్చుచేయాలని ఎక్కువ తక్కువఖర్చుచేయటము సమంజసం కాదనిఅన్నారు.

డాక్టర్ నాగన్న కొండం ప్రాంతాలలో ఉన్న ఆసుపత్రుల్లో డాక్టర్లు సరిగావుండక పోవటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్నిరకాల మందులకు పోటీపడి కల్పించాలని కోరారు. డాక్టర్ ఎస్. సత్యనారాయణరావు (నే డె.) గ్రామీణ ప్రాంతాలను ఇతోధిక వైద్యసౌకర్యాలు కల్పించాలనికోరారు. సోషల్ వర్కర్సుద్వారా గ్రామాలలో సమగ్ర ఆహారం ఏమిటనే విషయమై ప్రచారం చేస్తే ఈరోగాలు ఏర్పడవని అన్నారు.

"థింకింగ్‌మూడ్" చపలచిత్తమా?

హైదరాబాద్, మార్చి 18

1963 అక్టోబరు నుండి అదృశ్యమైపోయిన కాకినాడ సహకార సంఘము డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ వెంకటసుబ్బయ్య ఆత్మహత్య చేసుకునే అవకాశం ఉన్నదని అనుమానించేందుకు వీలున్నదనే వాదనను సమర్థించేందుకు అతను మతిస్థిమితం సరిగా లేనివాడని వక్కాణించడానికి చేసిన యత్నములో రాష్ట్ర అసెంబ్లీలో వైద్యశాఖామంత్రి శ్రీ మీర్ అహమ్మదలీ ఖాన్ గారు శ్రీ సుబ్బయ్య ఎప్పుడూ "థింకింగ్ మూడ్" లో ఉండేవాడని పెక్కు పర్యాయములు అన్నారు. ఈ సందర్భంలో శ్రీ తెన్నేటి లేచి మనమంత్రి "థింకింగ్ మూడ్" లోనే ఉంటాము కాబట్టి మతిస్థిమితం లేనివారి క్రింద జమేనా అని అడిగారు.

"నేను కూడా అంతే"

"ఇదే విషయంలో, ఆత్మహత్యా ప్రస్తావన మీదనే అంతకుముందు, శ్రీ అలీఖాన్‌గారే" శ్రీ సుబ్బయ్య ఎటు వెళ్ళినా ఎవరినీ వెంటరానిచ్చేవారు కారు. ఒంటరిగావెళ్ళే స్వభావము కలవారు"అని పేర్కొనగా సభాధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిభోక్యము లుగతీసుకొని "మరి నాకు కూడా అలవాటు ఉన్నదిగదా?" అనే సరికి సభలో నవ్వులు వినిపించాయి.

4వ పంచవర్షప్రణాళికలో 2వేల మందికి పోస్టుగ్రాడ్యుయేటు వైద్య స్కాలరుషిప్పులు

న్యూఢిల్లీ, మార్చి 18

చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలములో వైద్య విద్యలో పోస్టుగ్రాడ్యుయేటు శిక్షణకు 2 వేల స్కాలర్‌షిప్పులు యివ్వాలన్న ప్రతిపాదనను భారత ప్రభుత్వము పరిశీలిస్తున్నది. స్కాలరు షిప్పు దారులు, శిక్షణముగిసిన తర్వాత మూడేళ్ళపాటు ప్రభుత్వ కొలువులో వుండగలమని హామీ పత్రాలు వారివద్దనుంచి కోరేవిషయం కూడా పరిశీలనలోవున్నది.

వైద్య కళాశాలలలో అధ్యాపకుల కొరతను తీర్చడానికి తీసుకున్న చర్యలూ కేంద్ర ఆరోగ్యమంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ తమ మంత్రిత్వశాఖ తాలూకు పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘ సమావేశంలో వెల్లడించారు. దేశంలోని వివిధ వైద్య విద్యా సంస్థలలో ఎంత మంది హౌస్ సర్జన్లనూ, రిజిస్ట్రార్లనూ సాధారణ కల్పించగలిగేది తెలుసుకొనడానికి ఒక సర్వే జరిపి చేయవచ్చామని కూడ ఆమె చెప్పారు.

వైద్య విద్యా సంస్థలలో ప్రవీణులు అధ్యాపకుల కొరత సమస్యను తీర్చడానికి దేశములో పోస్టుగ్రాడ్యుయేటు వైద్య విద్యా సంస్థలను నెలకొల్పే విషయానికి ఎక్కువ ప్రాముఖ్యం యివ్వడము జరుగుతున్నదనీ, న్యూఢిల్లీ, కలకత్తా, చండీగఢ్‌లలోని పోస్టుగ్రాడ్యుయేటు విద్యా సంస్థలను అభివృద్ధి చేసి తలపెట్టారనీ, హైదరాబాదు, పుదుచ్చేరి, బొంబాయి నగరాలలో ప్రాంతీయ వైద్య విద్యా సంస్థలను నెలకొల్పడానికి అనుమతి లభించిందనీ, వ్యవసాయ పరిజ్ఞానిక మిగిలిన కాలంలో వారిని నెలకొల్పడ జరుగుతుందనీ ఆమె చెప్పారు.

పైమూడు ప్రాంతీయ పోస్టుగ్రాడ్యుయేటు సంస్థలకు రూ. 2,04,[illegible] లక్షల ఖర్చు అవుతుందనీ, మరో రు 747 [illegible] ఖర్చులో మరో మూడు ప్రాం

(చివర పేజీ

అహమదులీ

కాటన్ వేస్టు మిల్స్ లిమిటెడ్

కవాడిగూడ.

కాత్రిజిలాన్. హైదరాబాద్.

మా మిల్లు దూదిని ఎలక్ట్రిక్ మిషన్‌తో శుభ్రపరచి పరుపులు, మెత్తలు, రజాయితీ మొదలగు నవి అర్డరుపై తయారుచేసినకాలంలో యివ్వగలము. హోల్ సేల్ రేటుపై దూది అమ్మబడును.

సెంట్రల్ రైల్వే

నోటీసు

గుల్బర్గాలో హజరత్ ఖాజాబందే నవాజ్ ఉర్సుకు వెళ్ళే ప్రయాణికుల రద్దీ తగ్గించు సౌకర్యార్థం 8వ తరగతి వసతితో రెండు ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్. గుల్బర్గాలమధ్యన ప్రతి వైపు ఒకటి నడుపబడునని ప్రజలకు తెల్పనైనది. ఈ ప్రత్యేక రైలు సికింద్రాబాద్ నుండి 18-8-65 రాత్రి 21-15 గం. బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 5-30కు గుల్బర్గా చేరును. తిరుగు ప్రయాణపు ప్రత్యేక రైలు గుల్బర్గాలో 20-8-65 రాత్రి 21-0 గం. బయలుదేరి మరుసటి రోజు 5-10కు సికింద్రాబాద్ చేరును.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

నెం: 69/2/1965/CATG/SC/46

సికింద్రాబాద్ స్టేషన్‌లో గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ డైనింగ్ కార్ సర్వీసుకు ప్రముఖ ల్యాండర్స్‌నుండి యూనిఫారముల ఉతుకుటకు పెట్టుకు రు. 2/- చెల్లించి సికింద్రాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ కార్యాలయము నుండి పొంది నిర్ణీతఫారములలో టెండర్లు తూపవలెను.

టెండర్లు సీల్డుకవరులలో పంపవలెను కోరబడినపైకం రు. 100/- డిపాజిట్ చెల్లించి రసీదు జతపరుచవలెను. టెండర్లు 22-8-65 మధ్యాహ్నం 15-0 గం॥ వరకు తీసుకొని అదేరోజు మధ్యాహ్నం 15-15కు తెరువబడును. టెండర్ ఫారములు 20-8-65 మధ్యాహ్నం 14-0 గం॥ వరకు పనిరోజులలో యివ్వబడును. కోరబడుపైకం సికింద్రాబాద్ డివిజనల్ పేమాస్టర్‌చే 20-8-65 మధ్యాహ్నం 15-0 గం॥ తీసుకోబడును.

గోవా స్వపరిపాలన పదేళ్లు కొనసాగాలట

బెంగుళూరు, మార్చి 18

మైసూరు శాసనసభలో ఇద్దరు ప్రయివేటుసభ్యులు గోవాలో పదేళ్ల పాటు స్వపరిపాలన ఉండాలని కోరుతు ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

గోవావిలీనం విషయంలో ఎలాంటి నిర్ణయం జరిగినా మైసూరుతోనే జరగాలని ఈ తీర్మానం కోరుతూ ఉంది.

గోవా విలీనముపై మహారాష్ట్ర శాసనసభ ఇటీవల ఆమోదించిన తీర్మానముపై ఈ తీర్మానము ఆందోళన వ్యక్తపరుస్తూ ఉంది.

....

చంద్రుని ఫొటోలు

89 దేశాల శాస్త్రజ్ఞులకు అమెరికా అందింపు

న్యూయార్క్. మార్చి 18

ఏడవ రేంజర్ ఉపగ్రహంతీసిపంపిన చంద్రగోళపు ఫొటోలను అమెరికా 89 దేశాల శాస్త్రజ్ఞులకు పంపింది. ఈ దేశాలలో ఇండియా, పాకిస్తాన్, టర్కీ, ఇజ్రాయిల్, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ కూడా ఉన్నాయి.

ఏడవ రేంజర్ తీసిన ఫొటోలఆల్బం ఒకటి ఐక్యరాజ్య సమితికి కూడా బహూకరించబడింది. ఇందువలన 114 దేశాలప్రతినిధులు ఈవ్యోమప్రయోగ ఫలితాలను స్వయంగా చూచే అవకాశము కలుగుతున్నది.

....

కార్పొరేషను అత్యవసర సమావేశానికి 18 మంది

కార్పొరేటర్ల విజ్ఞప్తి

హైదరాబాద్. మార్చి 18

ఏప్రిల్ 1 నుండి అక్రమాలను రద్దుచేయాలన్న ఆలోచన దృష్ట్యా ఆ తరువాత ఉత్పన్నం కానున్న ఆర్థిక, పరిపాలనా సమస్యలను గురించి చర్చించేందుకు మునిసిపల్ కార్పొరేషన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా 18 మంది ప్రతిపక్షసభ్యులు మేయరు శ్రీ శ్యామరావుకు నేడొక విజ్ఞాపనను పంపించారు.

చాంద్రక్రోధి సంవత్సర ఫాల్గున శుద్ధ ద్వాదశి రా 12-87పుష్యమి ఉ 11-29 రా వ 11-12 మొ; 12-40 వరకు వైష్ణవ 11 శి

(శాలివాహన శకము: 28-12-1886) 14-8-1965 ఆదివారము

చాంద్రక్రోధి సంవత్సర ఫాల్గున శుద్ధ ప్రతిపదతిథి రా 9-52 అశ్లేష ఉ 9-28 రా వ 8-30 మొ: 9-58వరకు (శాలివాహన శకము: 24-12-1886) 15-8-1965 సోమవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

14-8-1965

ఆదివారము

వియత్‌నామ్ సమస్య

—:o:—

వియత్ నామ్ సమస్య రోజు రోజుకు మరింత విషమంగా తయారగుచున్నది. అమెరికా మరికొన్ని సైనిక దళాను దక్షిణవియత్‌నామ్‌కు పంపించినది; అవసరమయినచో అంటే కమ్యూనిస్టుచైనా బహిరంగముగా వియత్‌నామ్ యుద్ధరంగములో అడుగుపెట్టినచో అమెరికా సప్తమ నౌకాదళము చేయి చేసుకోనగలదని అమెరికన్ అధికారవర్గాలవలన తెలియుచున్నది. అమెరికా సప్తమ నౌకాదళము అడుగు పెట్టవలసిన అవసరము కలిగినదన్నచో వియత్‌నామ్ యుద్ధ జ్వాలలు అంతర్జాతీయ స్థాయిని అందుకొన్నవన్న మాటే. వియత్‌నామ్ విషయములో యీసారి అమెరికా అధ్యక్షుడు మిస్టర్ జాన్సన్, అమెరికన్ ప్రభుత్వం చాల కఠినమైనవైఖరిని అవలంబించుట జరుగుచున్నది. వియత్‌నామ్ సమస్య విషయములో అమెరికా ప్రభుత్వము అనుసరించుచున్న విధానమును గురించి వెలువడుచున్న వ్యాఖ్యలను, విమర్శలను గమనించినప్పుడు ఒక విషయము సుస్పష్టమగుచున్నది; ఉత్తర వియత్‌నామ్‌లోని కమ్యూనిస్టు ప్రభుత్వము, కమ్యూనిస్టుచైనాలతో వియత్‌నామ్ సమస్యను గూర్చి యేదో వొకటి తేల్చివేసుకొనవలెనని అమెరికా ప్రభుత్వము భావించుచున్నది. ఇందువలన కమ్యూనిస్టుచైనా సైనిక శక్తిని పరీక్షించెడి అవకాశము గూడ దొరుకగలదని బహుశః అమెరికా ఆలోచన కావచ్చును.

ఇందువలన కమ్యూనిస్టుచైనా సత్తువ, సోవియట్ యూనియన్ వైఖరి గూడ ఆగ్నేయాసియా రాజ్యాలకు తెలిసిరాగలవని అమెరికా ఉద్దేశ్యము కావొచ్చును. ఒకవేళ ఉత్తర వియత్‌నామ్‌లోని కమ్యూనిస్టు ప్రభుత్వము గాని లేక కమ్యూనిస్టుచైనా పాలకులుగాని దక్షిణ వియత్‌నామ్‌లోని విమటుకాంగ్ గెరిల్లా దళాలకు (కమ్యూనిస్టు దళాలు) సైనిక సహాయము నిలిపివేసి వియత్‌నామ్ వ్యవహారాలలో జోక్యము కలిగించుకొనకపోయినచో మరింత మంచిదని అమెరికా భావించుచుండవచ్చును. కాని ఉత్తర వియత్‌నామ్ కమ్యూనిస్టు ప్రభుత్వము, కమ్యూనిస్టుచైనా దక్షిణవియత్‌నామ్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యము కలిగించుకొనకుండా ఊరుకొనవు. దక్షిణ వియత్‌నామ్‌లోని వియటుకాంగ్ గెరిల్లా దళాలకు అన్ని విధాలా సహాయముచేసి దక్షిణ వియత్‌నామ్‌ను మరొకకమ్యూనిస్టు దేశముగా మార్చడము, యిందుకొరకు అవసరమయినచో ప్రపంచ యుద్ధమునుగూడ ప్రజ్వరిల్లజేయడం కమ్యూనిస్టుచైనా ఉద్దేశ్యము. కమ్యూనిస్టుచైనా జోక్యము, లేకపోయినచో నిజానికి వియత్‌నామ్ సమస్య యింత క్లిష్టముగా తయారు కాకపోయేదేమో. దక్షిణ వియత్‌నామ్‌లో, లావోస్‌లో ఇండోచైనా అంతటా కమ్యూనిస్టుచైనా పంచమాంగదళాలు అంతర్యుద్ధాలను రెచ్చగొట్టుచున్నవి. కమ్యూనిస్టుచైనా యుద్ధోన్మాదము, "విస్తరణ వాంఛ కారణముగా యీరోజు ఇండోచైనా సమస్తము సంక్షుభితమై పోయినది.

కమ్యూనిస్టుచైనా కుట్రలకు తోడుగా దక్షిణవియత్‌నామ్‌లో స్థిరమైన జాతీయ ప్రభుత్వము లేకపోవడము మరిన్ని చిక్కులను కలిగించుచున్నది. దక్షిణ వియత్‌నామ్‌లో రాజకీయ సుస్థిరత్వము లేదు; రోజుకొక సైనిక ప్రభుత్వము అధికారము నడుపుచున్నది. ఇందువలన వియత్‌నామ్‌లో అమెరికా పరిస్థితి క్లిష్టముగా తయారయినది. దక్షిణ వియత్‌నామ్‌లోను, ఆగ్నేయాసియాలోను కమ్యూనిస్టుచైనా వ్యాప్తిని అరికట్టడము అమెరికా ఉద్దేశ్యము; యీ ఉద్దేశ్యం సమంజసమైనదే. కాని దక్షిణ వియత్‌నామ్ ప్రజల సహకారం లేనిదే అమెరికా ఉద్దేశ్యము నెరవేరలేదు. అమెరికా ప్రజలలోను వియత్‌నాంసమస్య ఆందోళనను కలిగించుచున్నది. కొరియాయుద్ధములో వలెగాక గాక (కమ్యూనిస్టుచైనా వియత్‌నాములో కాలుపెట్టినచో) అమెరికన్ యుద్ధ విమానాలు యీసారి కమ్యూనిస్టుచైనా లోనికి చొచ్చుకొనిపోగలవని అమెరికా వార్తలు తెలుపుచున్నవి. మొత్తముమీద వియత్‌నాం సమస్య ప్రపంచ శాంతికి హృదయ కల్యముగా తయారయినది; శాంతియుత పరిష్కారముకొరకు ఐక్యరాజ్య సమితి ప్రధానకార్యదర్శి; భారతదేశం, ఇంగ్లండుదేశాలు గట్టిగా ప్రయత్నించుచున్నవి భారత దేశము సూచించినట్లు రెండు పక్షాలు సాయుధ సంఘర్షణలను విరమించి శాంతియుత సంప్రదింపులద్వారా వియతునాం సమస్యను పరిష్కరించుకొనవలసియుండును; లేకపోయినచో ప్రపంచశాంతికి పెద్ద ప్రమాదము యేర్పడగలదు.

ఆర్.టి.సి. ఉద్యోగులకు మర్యాదలు నేర్పవలసిన స్థితి

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైద్రాబాద్, మార్చి 18

మర్యాదగా ప్రవర్తించేవిషయంలో ఆర్.టి.సి.సిబ్బందికి పాఠాలు నేర్పవలసిన అవశ్యకత ఉన్నదనే సంగతి సర్వత్రా గుర్తించబడినదని నిన్న రాష్ట్రశాసనసభలో జరిగిన ఒక సంఘటన రుజువుచేసింది.

రవాణా సంస్థ బడ్జెటుపై జరిగిన చర్చల్లో పలువురుసభ్యులు ఆర్.టి.సి. ఉద్యోగుల అమర్యాదాకర ప్రవర్తనను కార్పొరేషన్ నిర్వహణలో పెక్కులోపాలను గురించి నిశితంగా విమర్శించారు. ఈసందర్భంలో సభాధ్యక్షుడు శ్రీ బి.వి.సుబ్బారెడ్డికూడా కలుగజేసుకుని ఒకపరియాయం తాము తమకుటుంబ సభ్యులతో జోరున వర్షంకురుస్తుండగా బస్‌దిగినసమయంలో ఆర్.టి.సి.ఉద్యోగుల అమర్యాదాకర ప్రవర్తనను ఎలా చవిచూచారో తెలియజేశారు.

ఆ సమయములో సభలో బడ్జెట్ డిమాండ్లపై చర్చకుసమాధానమిస్తున్న కార్మిక రవాణా శాఖా మంత్రి శ్రీ గురుమూర్తి సభాధ్యక్షులకు అనుభవమైన అమర్యాదకు తమ విచారాన్ని వ్యక్తపరుస్తూ, వారి సూచన మేరకు ఆర్.టి.సి. సిబ్బందికి పునశ్చరణ తరగతులు ఏర్పాటు చేయవలసిన అవశ్యకతను గురించి కార్పొరేషన్‌కు తెలియజేయగలమని అన్నారు.

ప్రజలకు ఆర్. టి. సి. అమోఘ సేవ

తమశాఖ బడ్జెటుపై చర్చకు జవాబిస్తూ అసెంబ్లీలో మంత్రి శ్రీ గురుమూర్తి ఉగ్గడింపు

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 12

రవాణా, కార్మిక శాఖ పద్దులపై చర్చకు సమాధానమిస్తూ ఆర్.టి.సి. సంస్థ "అమోఘమైన సేవ" చేస్తుందని రవాణా శాఖామాత్యులు శ్రీ బి. వి. గురుమూర్తి ఉగ్గడించారు.

అయితే దానిని మెరుగుపరచటానికి అవకాశం లేకపోలేదని మంత్రి అంగీకరించారు. 1959 నుంచి నేటి వరకూ ఆర్.టి.సి.సంస్థ ఉరకలు వేస్తూ ఎలా ముందుకు సాగుతూ, ఇంకా బ్రహ్మాండమైన సంస్థగా రూపొందుతున్నదనటానికి సోదాహరణంగా లెక్కలను వివరించారు.

కరువుభత్యాన్ని జీవితవ్యయ సూచిక ప్రకారం పెంచలేమని దానికి ధనాభావం అనేక ఇబ్బందులు కారణమని మంత్రి అన్నారు. వారికాయిలా అన్నారు. చిత్తూరుకు హైదరాబాదు మండి నేరుగా సర్వీసు ఏర్పాటు చేసే ప్రతిపాదన కార్పొరేషన్‌వద్ద ఉన్నది.

ఆర్.టి.సి. సప్లంతో నడుస్తున్న సంస్థ అసమర్థతతో నడుస్తున్నదనీ ఎవరైనా అనుకొంటే అది పొరపాటు.

ఆర్.టి.సి. సంస్థవారు తమ ఆదాయంనుంచి నాలుగుకోట్ల రూపాయల మేరకు సంస్థనిర్వహణకు ఖర్చు చేస్తున్నారంటే ఈసంస్థ ఎంత ఉపయోగకరమైనదో ఊహించుకొనవచ్చు. మన పెట్టుబడిమీద 5.2 శాతం మొత్తం లాభంవచ్చిందని అంటేలవల్ల నిరూపణ అవుతుంది అని మంత్రి అన్నారు.

ఈ వచ్చేసంవత్సరం 200 కొత్త బస్సులు ప్రవేశపెట్టినపుడు దానిలో ఈపరిస్థితులు చక్కబడవచ్చు. విడిభాగాల గురించి కొంత ఇబ్బందివున్నమాట వాస్తవమే. ఇవి బజారులో కొనటానికి రూల్సు కొంచెం అడ్డుపడుతున్నాయి కాబట్టి వాటిని సడలించే ఆలోచన జరుగుతోంది.

శ్రీ బి.వి. రాజును అధ్యక్షులుగా నియమించటాన్ని విమర్శించటం కొంత సరికాదు. వారు సమయస్ఫూర్తి, వైవ్వేంటనే నిర్ణయాలు చేయగలదక్షులు, కొత్తకొత్త ఆలోచనలు చేయగలవారు.

నిరుద్యోగసమస్య తీవ్రంగానేవుంది. కాని ఈశాఖ బాధ్యతఉన్న ఉద్యోగాలను చూపించటమే గాని, ఉద్యోగాలను సృష్టించటం కాదనే వరిమితిని అర్థంచేసుకోవాలి. పెద్దపెద్ద పరిశ్రమలు ఏర్పడినతర్వాత ఈసమస్య కొంత తీరవచ్చు.

పారిశ్రామిక శాంతి స్థాపనకు అన్ని కార్మిక సంఘాలు తదితరులు తోడ్పడినందుకు సంతోషము. యజమానుల్లో కూడా అదేసహకార వైఖరి కనపడుతుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష అందరిలోనూ ఉంది.

కర్నూలు జిల్లాలో మామూలుగా ఇచ్చే గెజెట్ ప్రకటన చేసిన తర్వాత బస్సులు మళ్ళీ ప్రారంభించబడుతాయి. సుప్రీంకోర్టు తీర్పువల్ల కార్పొరేషనుకు 14 లక్షలు నష్టము వచ్చింది. అమలు పరచటము సాధ్యము కాదు.

మంత్రి జవాబు ఇచ్చిన తర్వాత పెనాల్టీలు చెల్లించటాన్నుంచి ఆర్.టి.సి. బస్సులను మినహాయించి ప్రయివేటు బస్సులను మినహాయించనందుకు శ్రీ పి. రాజగోపాల నాయుడు (స్వ) ప్రతిపాదించిన కోత తీర్మానము 6-86 ఓట్లతో ఓడిపోయింది. 16 మంది ఎటూ ఓటు చేయలేదు

కరువుభత్యము జీవన ప్రమాణ సూచికతో ముడిపెట్టాలన్న ప్రధాన ప్రతిపక్ష సభ్యుల కోత తీర్మానము 22-88 ఓట్ల తేడాతో ఓడిపోయింది.

వ్యవసాయ కూలీలకు నిర్ణయించిన కనీస వేతనాన్ని అమలు పరచనందుకు నిరసిస్తూ ప్రతిపాదించిన కోత తీర్మానము 28-91 ఓట్లతో వీగిపోయింది. పద్దులు ఆమోదించబడ్డాయి.

అంతకుముందు శ్రీ గణపా రామస్వామిరెడ్డి (కాం) నూట్లాడుతూ ఆర్.టి.సి. బస్సుల్లో ఖాళీ ఉన్నపుడు ఆగి, జనాన్ని ఎక్కించుకోవాలని అధికారులకు సూచనలు పంపాలని కోరారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (సం. సో) ఆర్.టి.సి. కార్పొరేషన్ సభ్యుల నియామకము రాజకీయ ఉద్దేశాలతో జరుగుతున్నదని ఆరోపించారు. కార్పొరేషన్ రద్దుచేసి ప్రభుత్వశాఖగా నడపాలని సూచించారు.

సుప్రీంకోర్టుతీర్పు జాతీయం చేయకూడదనే తీర్పు ఇవ్వలేదు కాబట్టి కర్నూలుజిల్లాలో బస్సులజాతీయకరణ తిరిగితీసుకోవాలనికోరారు. ఆ. రామచంద్రారెడ్డి (క) వ్యవసాయకూలీలకు కనీస వేతనాల కమిటీ నిర్ణయించిన రేట్లు చాలా తక్కువగా వున్నాయని కాబట్టి వాటిని పెంచాలనికోరారు.

యం. రామగోపాలరెడ్డి (వే. ఇ)

ఒక్క అంగుళం భూభాగాన్ని కూడా పాకిస్తాన్‌కిచెందనివ్వం

గుజరాత్ హోం మంత్రి ప్రకటన

అహ్మదాబాద్, మార్చి 18

కచ్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాన్ని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వము ఎన్నటికప్పుడు జాగ్రత్తగా కనిపెడుతూ వుంటుందని మరి భూభాగాన్ని ఒక అంగుళంకూడా పాకిస్తాన్ ఆక్రమించుకోకుండా మరు అప్రమత్తులమైవున్నామని గుజరాత్ హోం మంత్రి శ్రీ హితేంద్ర దేశాయి శాసనసభకు హామీ ఇచ్చారు.

పోలీసుశాఖ పద్దులపై జరుగుతున్న చర్చకు జవాబిస్తూ హోం మంత్రి పై విధంగా అన్నారు. సభ్యులు కచ్ సరిహద్దు ప్రాంతము గురించి తమ తీవ్ర ఆందోళన వ్యక్తపరిచారు.

సరిహద్దు సమస్య చాలా సున్నితమైన సమస్య అని, వివరాలను చెప్పడము సాధ్యం కాదనీ అయినా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం కావలసిన జాగ్రత్తలు తీసుకొంటూవుందని శ్రీ దేశాయి వివరించారు.

కొన్నిరోజుల క్రితము రాజ్యసభలో శ్రీ ఎ. డి. మణి కంజరకోట ప్రాంతం భారత దేశంలోది అనే విషయం గుజరాత్ ప్రభుత్వానికి తెలియదని, అందువల్లే అక్రమంగా ఆ ప్రాంతములోకి చొచ్చుకొని వచ్చిన ఇద్దరు పాకిస్తానీయులను అరెస్టుచేసి విడుదల చేశారని ఆరోపించారనే విషయాన్ని శ్రీ దేశాయి ప్రస్తావిస్తూ ఇలా చెప్పారు:

కంజరకోట ప్రాంతము భారతదేశ అంతర్భాగం అనే విషయం మాకు తెలుసు. పట్టుబడిన ఆ ఇద్దరు పాకిస్తానీయులు అకులు ఏరుకోడానికివచ్చారు. అరెస్టుచేసి దర్యాప్తు చేసిన తదుపరి వారిని విడుదలచేయడం తటస్థించింది".

పాఠశాలలకు 4 న్నర గంటల పని

మార్చి-ఏప్రిల్ నెలలలో

హైద్రాబాదు, మార్చి 13

మార్చి-ఏప్రిల్ నెలలలో పాఠశాలలన్నీ 4న్నరగంటలపాటు రోజూ 4న్నర గంటలు మాత్రమే పనిచేయవలసిందని రాష్ట్ర విద్యాశాఖాధికారి ఆదేశించారు. ఈ విధంగా మొత్తము 1200 గంటల కాలంలో తగ్గింపు జరిగిందని తెలుస్తూ వుంది.

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘము ప్రధాన కార్యదర్శి శ్రీ ఆనందరావు తోటా ఈ తగ్గింపునకు కృతజ్ఞతలు తెలుపుతూ పాఠశాలలు పనిచేయకాలాన్ని వచ్చే విద్యా సంవత్సరము నుంచి ఉచితరీతిగా తగ్గించవలసిందని విజ్ఞప్తి చేశారు.

టానూరులో పోలీస కాల్పులు

కాలికట్ సమీపాన ముగ్గురికి గాయాలు

తిరువేండం, మార్చి 18

కోజికోడ్‌కు 25 మైళ్ళ దూరాన గల టానూర్ అనుచోట గతరాత్రి పోలీసులు కాల్పులు జరిపారు.

నగరంలో రెండు వర్గాలకు చెందిన మతాలు ఘర్షణ పడిన పరిస్థితులలో ఈ కాల్పులు జరుపవలసి వచ్చింది.

తుపాకి కాల్పుల గాయాలతో ఇరువురు, కత్తిపోటు గాయాలతో ఒకరు వైద్యశాలలో కిక్కసు చేర్చబడ్డారు. వారిలో ఒకరిపరిస్థితి ప్రమాదకరంగా ఉందట.

అధికారుల అంచనాలనుబట్టి మరో 9 మందికి కూడా గతరాత్రి సంభవించిన ఈఘర్షణలో గాయాలు తగిలినట్లు తెలియవచ్చింది.

ఇటీవలి ఎన్నికల్లో గెలుపొందిన ఊరేగింపు జరుపుతుండగా మరోవర్గం వారు అభ్యర్థికి సంబంధించినవర్గంవారు ఆటంకము కలిపించడముతో ఈసంఘర్షణ సంభవించింది. వీరు సబిన్‌స్పెక్టరుపై కూడా దౌర్జన్యం జరుపుతూ ప్రయత్నించారు. ఆత్మరక్షణకై సబిన్‌స్పెక్టరు కాల్పులుజరపడానికి ఉత్తర్వు నిచ్చాడట.

టానూర్ ప్రాంతానికి ప్రత్యేక పోలీసు దళాలు పంపబడ్డాయనీ పోలీసులు ఆ ప్రాంతములో గస్తీ తిరుగుతున్నారనీ కేరళగవర్నర్ సలహాదారు శ్రీ ఆర్. ప్రసాద్ తెలిపారు. ప్రస్తుతము టానూర్‌లో పరిస్థితి అదుపులో ఉన్నట్లే ఆయన చెప్పారు.

ఈ సంఘర్షణలకు కారకులైనట్లు అనుమానించబడుతున్న 17 మంది వ్యక్తుల్ని అరెస్టు చేసినట్లు కూడా అధికార వర్తమానముద్వారా తెలుస్తున్నది. సంఘర్షణలో వాడబడినకత్తులు, లాఠీలు పోలీసులు స్వాధీనపరుచుకున్నారు.

టానూర్‌లో ఎన్నికలందు ఒక ముస్లింలీగ్ అభ్యర్థి గెలిచాడు. కాంగ్రెసు అభ్యర్థికి ఓటు చేసినవారి ఇళ్ళ మీద రాళ్లుకువ్వడము, వారిని వీధుల్లో గేలిచేయడము వంటి అసాంఘిక చర్యలకు కొందరు పూనుకుంటున్నట్లు కోజికోడ్ పోలీసు సూపరింటెండెంటుకు టానూర్ ప్రజలు కొందరు మెమోరాండము అందజేశారు.

ఊటీ కాల్పులపై న్యాయవిచారణ

మద్రాసు ముఖ్యమంత్రి వెల్లడి

మద్రాసు, మార్చి 18

ఉదకమండలములో నిన్న పోలీసు కాల్పులు సంభవించవలసివచ్చిన సంటనపై కోయంబత్తూరుజిల్లా సెషన్స్‌జడ్జి విచారణ జరుపుతారని నేడు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం మద్రాసుశాసన సభలో వెల్లడించారు.

ఈ కాల్పులలో నిన్న ఒక వ్యక్తి చనిపోయాడు, మరో 9మంది గాయపడ్డారు.

ప్రాణాలను కాపాడే దుస్తులు

లండన్, మార్చి 18

కరిగించిన లోహం పడినా ప్రమాదం సంభవించని దుస్తులను ఉక్కుకర్మాగారాలలో పనిచేసే వారికోసం బ్రిటన్‌లో ఒక సంస్థ కిందటి సంవత్సరం తయారు చేసినది. వీటిని ఇప్పుడు విదేశాలలోపరీక్షించనున్నారు. 1,600 డిగ్రీల శతాంశం వేడి లోహం పడినా యీ దుస్తులు ధరించేవారికి ఎట్టి కీడూ జరుగదు.

కర్నూల్‌లో దుక్క ఇనుము కర్మాగారం స్థాపనకు విజ్ఞప్తి

హైద్రాబాదు, మార్చి 18

ప్రభుత్వరంగంలో స్థాపించబోయే దుక్కఇనుము కర్మాగారంలోని ఒకదాన్ని కర్నూలు జిల్లాలోని ధోన్‌లో స్థాపించవలసిందని ఇద్దరుశాసనసభ్యులు శ్రీయుతులు టి. కె. ఆర్. శర్మ, పి. వి. కృష్ణారెడ్డి కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి ఉమ్మడిగా సమర్పించిన తమ విజ్ఞప్తిలో ఈ కర్మాగార స్థాపనకు ఆంధ్రప్రదేశ్ ఇంకా కర్నూల్ వున్న అనువైన కారణాలను వివరించారు. ముఖ్యముగా కర్నూలులో ముడి ఇనుము గనులు వున్నాయని, శ్రీశైలం ప్రాజెక్టు పని ప్రారంభించాలాక కావలసినంత విద్యుచ్ఛక్తి ఆ కర్మాగారానికి లభిస్తుందని ఈ సభ్యులు ఆధారాలు సూచించారు.

నవీపేటగోదాములు కేసు వ్యవహారం

రాష్ట్ర శాసనసభలో మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి వివరణ

హైదరాబాదు మార్చి 18

నిజామాబాదు జిల్లా నవీపేటలోని వ్యవసాయ గోదాములలో కొన్ని ఫెర్టిలైజర్ బస్తాలు మాయమై వాటి స్థానే కొన్ని ఉప్పుబస్తాలు ప్రత్యక్షమైనట్లు నేడు రాష్ట్ర శాసనసభలో వ్యవసాయ శాఖమంత్రికి బదులు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి తెలియజేశారు.

నవీపేట గోదాములలో ఉంచబడ్డ ఫెర్టిలైజరు బస్తాలలో మూలు ఉప్పు ఉన్నట్లు వ్యవసాయశాఖ జరిపిన పరిశీలన దర్యాప్తుల వలన తెలిసినట్లు మంత్రి అంగీకరించారు. గోదాముల సూపర్వయిజరును సస్పెన్షన్‌లో ఉంచారు. ఈ కేసును క్రయిం బ్రాంచి సి.ఐ.డి.కి దర్యాప్తుకు అప్పగించారు.

దర్యాప్తు తదాత్మ నిజామాబాద్ జుడీషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్ కోర్టులో గోదాము సూపర్వయిజరుపై ఛార్జిషీటు దాఖలుచేశారు.

ఇటువంటి కేసు మరొకటిపరీ బైట పడలేదు అనికూడా మంత్రి శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

....

కర్నూల్లో ఓపెన్ ఏర్ రంగస్థలం

స్థానిక ఉపాధ్యాయ శిక్షణ కళాశాల 18వ వార్షికోత్సవాల్లో ప్రారంభం

(గోలకొండ పత్రిక విలేఖరి)

కర్నూలు, మార్చి 18

స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయశిక్షణ కళాశాల 18వ వార్షికోత్సవము జిల్లా జడ్జి శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగినది. ప్రారంభంలో దాదాపు రెండువేల రూపాయలతో నిర్మించిన "ఓపెన్ ఏర్ రంగస్థలాన్ని" కూడా శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రారంభించారు.

ప్రిన్సిపాలు శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు వార్షిక నివేదికను, శ్రీ టి. వెంకాటరెడ్డి హాస్టలు నివేదికను, బి. రామచంద్రరావు వివిధ క్రీడారంగముల నివేదికను సమర్పించారు.

శ్రీమతి పి. సుశీలాసింహాద్రి బహుమతులను పంచినారు. శ్రీ ఎస్. జీవరత్నంజాన్ వందనసమర్పణచేశారు. వినోదకార్యక్రమాలు జరిగినవి.

.... —

రేపాల లక్ష్మీనృసంహాస్వామి వారి ఉత్సవాలు

రేపాల, మార్చి 8

నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా రేపాల గ్రామములో శ్రీ లక్ష్మీనృసింహాస్వామివారి ఉత్సవాలసందర్భంలో 9వ వైజ్ఞానికసభలు ప్రదర్శనలు మార్చి 17, 19, 20 తేదీలలో జరుగాయి.

మొదటిరోజున నరసింహులగూడెం ఉన్నత పాఠశాల, జగన్నాథపురము మాధ్యమిక పాఠశాలల వార్షికోత్సవం శ్రీ కె. జితేంద్రరెడ్డి (కోదాడుప్రాంత యతీసమితి అధ్యక్షులు) అధ్యక్షతన జరుగుతుంది.

ఆమరునాడు 19వ తేదీన ప్రఖ్యాత ఫిలిం డైరెక్టర్ శ్రీ ఆదుర్తి సుబ్బారావుగారికిసన్మానోత్సవం శ్రీకోదాటి నారాయణరావు అధ్యక్షతన ఏర్పాటు అయింది.

20వ తేదీతరువాతనాడు మునగాల పరగణా రచయితల సంఘ వార్షికోత్సవం శ్రీ చివటూరి లక్ష్మీనరసింహాచార్యులు అధ్యక్షతన జరుగుతుంది. ఈ మూడు దినాలు సాంస్కృతిక ప్రదర్శనలుకూడా ఏర్పాటయ్యాయి.

అమెరికా బెదిరింపులకు జడుపేమీ లేదట

వియ్నాం సమస్యపై చైనా ప్రభుత్వ హెచ్చరిక

పెకింగ్, మార్చి 18

చైనాపై బాంబులు వేస్తామనిఅమెరికావారేనే బెదిరింపులకు చైనాప్రజలేమీ భయపడరని చైనా ప్రభుత్వం అమెరికా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ వొక ప్రకటన విడుదల చేసింది. అమెరికా ప్రతికలు వియ్నాం సమస్య సందర్భంగా కావిస్తున్న ప్రచారాన్ని చైనా ప్రభుత్వం తీవ్రంగా ఆక్షేపించింది.

అమెరికా ధోరణి స్పష్టంగా చెప్పాలంటే చైనామీద బాంబుల వర్షం కురిపిస్తామనే ప్రకటిస్తున్నట్లవుతున్నదని చైనా పేర్కొన్నది. ఇటువంటి బెదిరింపులకు చైనా భయపడదు. చైనా యెక్కడూ అమెరికాదయాదాక్షిణ్యాల మీద ఆధారపడి రక్షణ స్థోమతను నిర్మించుకోలేదని కూడా చైనా హెచ్చరించింది.

వియ్నాంకు పదాతిదళాల్ని పంపడం ద్వారా అమెరికా 1954 జెనీవా ఒప్పందాల్ని ఛిన్నాభిన్నం చేసి సమస్య రాజకీయ పరిష్కారానికి ప్రతిష్టభన నేర్పరచిందని కూడా చైనా పేర్కొన్నది.

బందరుప్రాంతంలో కలరావల్ల 13 గురి మృతి

మచిలీపట్నం, మార్చి 18

బందరు ప్రాంతంలో కలరావల్ల 13 గురు చనిపోయారు, మొత్తము 94 మందికి ఈ కలరావ్యాధి సోకింది.

ఒక్కబందరు పట్టణంలో 46 మందికి కలరాసోకగా ఐదుగురుచనిపోయారు.

తూర్పు గోదావరిజిల్లా జాలరులకు నష్ట పరిహారాలు

మంత్రివద్దకు రాయబారం

సానుభూతితో మంత్రిఉత్తర్వులు

హైదరాబాద్, మార్చి 18

తూర్పు గోదావరి జిల్లా జాలరుల కార్మికులు బ్రతికివచ్చారు. నిన్న రిపబ్లిక్ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డిని కలిసి 1964 సెప్టెంబరులో సంభవించిన తుఫానులో నష్టపోయినవారి కుటుంబాలకు నష్టపరిహారంచెల్లింపును గురించి ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

ఈప్రతినిధివర్గంలో శాసనసభ్యులు శ్రీయుతులు తిరుపతిరావు, ఆర్. రామలింగరాజు, ఎన్. రామభద్రరాజు, పి లక్ష్మణదాసు మున్నగువారున్నారు

చనిపోయిన ప్రతివ్యక్తికీగాను రు. 200 లు నష్టపరిహారంక్రింద ఇవ్

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

14—3—1965 ఆదివారము

హృదయ సంరక్షణ

ఔషధ వైద్య మూ, శస్త్ర వైద్యమూ విజ్ఞాన శాస్త్రముతో యీనాడున్నంత సన్నిహితంగా అభివృద్ధి కెన్నడూ లేవు. నేడు మన లేబొరేటరీలు మానవశరీరపు యంత్రాగాన్ని గురించి, గుండెకు సంబంధించిన వ్యాధులు వాటి కారణాలను గురించి, క్లినికల్ మరణము చెందిన వారిని తిరిగి బ్రతికించడం గురించి, రోగ నిర్ణయానికీ, రోగ చికిత్సకూ అధునిక సాధనాలను ఉపయోగించడము గురించి. ప్రత్యేకించి శరీరములో కృత్రిమ రక్త ప్రసారాన్ని గురించి పరిశోధనలు జరుపుతున్నాయి.

శస్త్ర వైద్యానికి రసాయన శాస్త్రము అవసరమవుతోంది. రోగిని శస్త్ర చికిత్సకు సిద్ధము చేసేటప్పుడూ, ఆపరేషను జరుగుతున్నప్పుడూ అతనివాతా, కొన్ని జీవ రసాయన పరీక్షలు జరుపబడుతున్నాయి. వ్యాధుల మూలముగా చెడిపోయిన హృదయ కవాటాలు రక్తనాళాలు మొదలైన వాటికి బదులుగా సింతటిక్ పదార్థాలు ఉపయోగింపబడుతున్నాయి. అందుకు అనుమైన కొత్త సింతటిక్ పదార్థాల కోసము మన పోలిమర్ లేబొరేటరీలు పరిశోధనలు జరుపుతున్నాయి. ఇంతవరకు ఉపయోగింపబడుతున్న కేప్రాన్, నైలాన్ పదార్థాల భౌతిక-రసాయినిక లక్షణాలను పరిశీలించగా కాలక్రమేణ వాటి స్వభావాలు మారుతూ వుంటాయని, దానివల్ల కొన్ని నష్టాలు కూడా సంభవింపవచ్చునని తెలిసింది.

రక్తనాళంలో ఒక భాగానికి బదులుగా అతికించబడే కృత్రిమ రక్తనాళాన్ని తయారు చేయడానికి ఉపయోగించేపదార్థం ఎక్కువ దళసరిగా వుంటే, రక్తనాళాలను కలిపే సహజ శరీర ధాతువులను అది నిరోధిస్తుంది. అప్పుడు యీ కృత్రిమ రక్తనాళపు లోపలి వైపున సజీవమైన పొర ఏర్పడకుండా పోతుంది. తత్ఫలితముగా రక్త నిర్మాణములో వ్యత్యాసాలు సంభవించవచ్చు. అలా కాకుండా అపదార్థం సూక్ష్మ రంధ్రములు గలది అయితే, రక్తనాళాలలో నుండి రక్తము కారిపోవచ్చు, అది రోగి ప్రాణానికే ముప్పుతెస్తుంది.

సోవియట్ పరిశోధకులు ఒక కొత్త సింతటిక్ పదార్థాన్ని కనిపెట్టారు. కాలక్రమేణా దానిలో కొంత భాగము రక్తములో కరిగిపోతుంది. అప్పుడు దానితో చేసిన కృత్రిమ రక్తనాళము లోపలి అంచున పొరలాగ పెరుగుకుంటూ వచ్చే శరీర ధాతువుకు పరిధమైన ఆటంకమూ వుండదు. అది సహజమైన రక్తనాళములాగనే పనిచేస్తుంది.

హృదయానికి రక్తాన్ని తీసుకుపోయే నల్ల రక్త నాళాలకు చేసే శస్త్రచికిత్సలన్నీ చాలా కష్టమైనవి. ప్రత్యేకించి వాటిలో చెడిపోయిన భాగాలకు బదులు కృత్రిమ రక్తనాళాలను అతుకు పెట్టడము మరీ కష్టమైన పని. హృదయము నుంచి మంచి రక్తాన్ని శరీర భాగాలకు తీసుకుపోయే మంచి రక్తనాళాలు లేక ధమనులలోకంటే, యీ నల్ల రక్తనాళాలలో రక్తము మెల్లగా ప్రవహిస్తూ వుంటుంది. అందుచేత వాటిలో రక్తము గడ్డకట్టడానికి, థ్రాంబోసిస్ సంభవించడానికీ ఎక్కువ అవకాశము వుంటుంది. చెడిపోయిన నల్ల రక్తనాళపు భాగానికి బదులు, ఆరోగ్య శరీరములో నుంచే మరో నల్ల రక్తనాళపు ముక్కనుతీసి అతుకు పెట్టడము మంచిదని కొందరు ప్రతిపాదించారు. శస్త్రవైద్యులు దానిని ఆమోదించారు. ఇలాంటి శస్త్ర చికిత్సలు సోవియట్ యూనియనులో ఇటీవలనే ప్రారంభమయ్యాయి. కొద్ది రోజులలోనే చాలా నగరాలలోని వైద్య శాలల్లో యీ చికిత్సలు జరుగుతాయి.

గుండెకు సంబంధించిన వ్యాధులను నిర్ణయించడములో నేడు చాలా కొత్తపద్ధతులు ఉపయోగింపబడుతున్నాయి. రక్త ప్రసారకమాన్ని పరిశీలించడానికి రోయంటి జెనోగ్రఫీ అనే పద్ధతి ఉపయోగింపబడుతోంది. చలన చిత్రంతో దాన్ని జతచేసి ఉపయోగిస్తే మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి. రోగి శరీరములోని రక్తాన్ని ఎక్సురే ఫోటో ద్వారా పరిక్షించడంతోపాటు మొత్తము రక్త ప్రసారాన్నంతనీ ఎక్సురే ఫిలిం నుపయోగించి చలన చిత్రముగా తీస్తారు. జతత్వాత వయిద్యులు అచిత్రాన్ని చేసుకుని చూస్తారు. హృదయ కండరాలు, హృదయ కవాటాలు, రక్తనాళాలు మొదలైన వాటిలోవున్న లోపాలన్నీ వారికి తెలుస్తాయి. శస్త్ర చికిత్సవల్ల కలిగే ఫలితాలను పరీక్షించుకోడానికి కూడా యీ పద్ధతి సహాయ పడుతుంది.

రోగ నిర్ణయము చేయడానికి మేము ఉపయోగించే ఇతర పద్ధతులలో ఫోనో కార్డియోగ్రఫీ కూడా ఒకటి.

గుండెకు సంబంధించిన శస్త్ర వైద్యమూ, విజ్ఞాన శాస్త్రమూ ఒకదాని పురోగమనానికి వొకటి సహాయము చేసుకుంటూ అభివృద్ధి చెందుతున్నాయి. హృద్రోగ నిర్ణయంలోను, చికిత్సలోను కనిపెట్టబడిన కొత్త పద్ధతులన్నీ కూడ, గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేసే ఆస్పత్రులలో ఉపయోగింపబడుతున్నాయి అలాంటి సంస్థలు నేడు సోవియట్ యూనియనులో దాదాపు 200వున్నాయి.

(నొవోస్తి వార్తా సంస్థ)

బ్రిగాం యంగ్ యూనివర్సిటీ బృందంవారి కనువిందైన "చౌచౌ"

(మా విశేషము)

హైదరాబాదు, మార్చి 18

మర్యాదాపూర్వకమైన ప్రవర్తన ద్వారా ఎవరిమనస్సులనైనా సంతోషపరిచి తమపట్ల అభిమానం వెల్లడించగలిగేట్లు మార్చుకోగల పౌరసంబంధాలనేర్పులో ఈనాడు అమెరికాను మించినవారులేరని నిన్న, నేడు నగరములో "చౌచౌ" ప్రదర్శన లిచ్చిన బ్రిగాం యంగ్ యూనివర్సిటీ సాంస్కృతిక బృందం మరో పర్యాయము ఋజువుపరచింది.

ప్రదర్శనాంశాల పరిచయకర్తగా వ్యాఖ్యాతగా, నర్తకుడుగా రంగస్థలం మీద కనిపించిన గారీలారెన్స్ ప్రయత్నించిఅయినా తన ప్రసంగాన్ని తెలుగులోఉచ్చరించడం రవీంద్రభారతి ప్రేక్షకుల్ని తక్షణ ఆకర్షించుకుంది. అలాగే ప్రదర్శనాంతంలో మొత్తం అమెరికన్ విద్యార్థి బృంద మంతా భారతజాతీయగీతాన్ని సుస్పష్టముగా ఆలపించడం ప్రేక్షకుల్ని, ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని నిజంగా మంత్రముగ్ధుల్ని చేసింది.

ఈ బృందము మేనేజర్‌గా ఉన్న హార్నల్ బెరాయ్‌నీల్సన్ శేవలము మేనేజరేకాకుండా కళాకులతీరిన కళాకారుడు కూడా. ఈ బృందం ప్రదర్శించిన అంశాలన్నింటిలోనూ నర్తకుడుగా, గాయకుడుగా ఆతడు పాల్గొన్నాడు. మిస్ అమెరికాగా ఎన్నుకోబడింగాయని, నర్తకి, మేనేజర్ నిల్సన్ సతి అగు రోజానేటూలర్ వీరి ప్రదర్శనములోని ప్రత్యేకాకర్షణ.

దాదాపు పాతికమంది కళాకారులుగల ఈ బ్రిగాం యంగ్ యూనివర్సిటీ సాంస్కృతిక బృందం అమెరికా రంగస్థలంమీద ప్రాముఖ్యం పొందిన అనేక నృత్య నాటకాల్లోని అంశాలను, ఆయా ప్రాంతాల ప్రజాభిమానము పొందిన నృత్యసంగీత రీతులను చిన్న చిన్న ఐటంలుగాకూర్చి గంటన్నర పాటు చౌచౌ కార్యక్రమం సమర్పించారు. అమెరికాలో తెరలు విడిపోయే సమయపు రంగస్థల ప్రదర్శన

'నిశ్చితార్థంబువదలరు నిపుణమతులు'

"అమృతంకోసం పాలసముద్రాన్ని మథించిన దేవతలు రత్నములు లభించినపుడు వాటితో తృప్తిపడి ఆ ప్రయత్నాన్ని విరమించలేదు. కాలకూట విషం బయలుదేరితే భయపడి తమ యత్నమును మానలేదు. చివరకు అమృతం వచ్చేదాక తమప్రయత్నాన్ని వదలలేదు అది ధీరుల లక్షణం. నిపుణ మతులయిన వారు నిశ్చితార్థాన్ని వదలరు" అన్నాడు భర్తృహరి.

అటువంటి ధీరలక్షణాలుగల యువకుడే రాధాకృష్ణమూర్తి. ఇతరులు పట్టించుకోని విషయాన్ని ఎన్నుకొని పట్టుదలతో పూనుకుని విజయాలు సాధించాడు. కాని ఆ విజయాలతో తృప్తిపడక రెట్టింపు ఉత్సాహంతో నూతన యత్నాలకు ముందంజవేస్తున్నాడు రాధాకృష్ణమూర్తి. అతడు విద్యార్థి, రైతు, ఆటు ఉడుపునూ ఇటు వ్యవసాయాన్ని సమాన ఉత్సాహంతో సాగిస్తున్న సవ్యసాచి.

హైదరాబాదుకు అరుమైళ్ళ దూరములోవున్న గుడ్డిమల్కాపూర్‌లో ప్రముఖ వర్తకులు, సంఘసేవా పరాయణులు శ్రీ కె. మల్లయ్యగుప్త వారికి హైదరాబాదు నగరంలో మిర్చి పసుపు వగైరా టోకువ్యాపారము వుంది. వారిపెద్దబ్బాయి తండ్రిచేపట్టిన వృత్తినే స్వీకరించారు. కాని రెండవ కుమారుడు రాధాకృష్ణమూర్తి దృష్టి వారి కుటుంబానికి చెందిన 86 యెకరాలభూమిపై పడింది. వ్యాపారమూ సంఘసేవా కలిసి మల్లయ్యగుప్తగారి కాలాని తినేసేవి. కనుక ఈ భూమి పంగతిని సరిగా ఎవరూ పట్టించుకునేవారుకారు. ఏదో ఇంతపండేది. ఈ భూమినొక సవాలుగా స్వీకరించాడు రాధాకృష్ణమూర్తి. "వ్యవసాయమూ ఒక వ్యాపారమే. కుటుంబములో అందరూ వ్యాపారానికి మళ్ళితేభూమి అడివి అయిపోదూ"-అనుకున్నాడు మూర్తి.

అంతే, మూర్తివంటి కార్యసాధకులు సంకల్పానికి, కృషికిమధ్య ఎక్కువ కాలమువ్యధాచేయరు. మూర్తి హైదరాబాదుకువెళ్ళి అక్కడి వ్యవసాయ శాఖోద్యోగులకు తన ఆశయాన్ని వివరించి వారిసాయాన్ని అడిగాడు. వారు మూర్తితోపాటు ఆతడి వూరికివచ్చి అన్నిచూశారు. బాగాఆలోచించిఅనేక సలహాలనిచ్చారు. మూర్తి శ్రద్ధగా వివ్నాడు. కాని ఆ అధికారులు-"ఈ కుర్రవాడేదో ఉత్సాహముకొద్దీ అడిగాడు కానీ మనంచెప్పినవన్నీ చేస్తాడా పెడ్డాడా" అనుకున్నారు, కానిరెండు సంవత్సరాల తర్వాత వాళ్ళొచ్చి చూస్తే మూర్తి పొలాన్ని గుర్తుపట్టలేకపోయారు! అంతమారింది ఆపొలం.

ఏం చేశాడు మూర్తి?

ఎగుడు దిగుడుగావున్న భూమిని, వ్యవసాయశాఖవారి సలహా ప్రకారం "బుల్‌డోజర్ల"సాయంతో సమట్టం చేయించాడు. చక్కగా శుభ్రపరిచాడు. కొన్ని మళ్లలో నిస్సారమైన మట్టివుంటే త్రవ్వితీయించి దూరంగా వున్న పాటిమట్టిని తెప్పించి ఈమళ్లల్లో వేయించాడు, మోటలను మార్పించి నాలుగు బావులకూ ఎలక్ట్రిక్ పంపులు పెట్టించాడు. ఇట్లా కృషిచేస్తూ, ఇంకొకవైపు శాలేతికి వెళ్తూ ఏమీ పరిశ్రమ చేయకుండా ఆ పొలాన్ని పండించి నిశ్చయించాడు మూర్తి.

హైదరాబాదు నగరము సమీపాన వున్నందున కాయగూరలకు మంచి గిరాకీ వుంటుందన్నఆలోచనతోఅతడు టొమాటో, వంగ, కాలీఫ్లవర్, మిర్చి, క్యాబేజి లాటివి 10 ఎకరాలలో పండిస్తున్నాడు. వాటినుండి ఎకరాకు 1000 రూపాయల ఆదాయము వస్తుందట. 1964 లో హైదరాబాద్‌లో జరిగిన ఆలిండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషనులో అతడు తన పొలంలో పండిన కూరగాయలను ప్రదర్శించి ప్రథమ బహుమతి పొందాడు!

మూర్తి మూడు సంవత్సరాలనాడు 2 ఎకరాల కొత్తభూమిలో ద్రాక్ష తోటవేశాడు. అతర్వాత మరో రెండు ఎకరాలలో ద్రాక్షను వేశాడు. మొదట వేసిన తోట పంట గతవేసవిలోఅమ్మింది. ఏపర్దతిని ద్రాక్షపెంచితే లాభసాటిగా వుంటుందో తెలుసుకోవడానికై మూర్తి తొమ్మిదెకరాలమేర పందిరి పద్ధతిని 1/2 ఎకరా మేర దడిపద్ధతిని, ఇంకో అర ఎకరాలో టెలిఫోన్ పద్ధతిని ద్రాక్షతీగెలను పాకిస్తున్నాడు. అట్లాగే పరకందాక్షను ఎక్కువ దిగుబడి నిస్తుందో కనుక్కోవడానికై గులాబీ గ్రాన్‌కోల్డన్ సెలక్షన్ నెం. 7 అనాబెషాషీ రకాలను పెంచుతున్నాడు. మొదటిరావు అతడికి 5000 రూపాయల నిచ్చింది!

"వ్యవసాయమూ వ్యాపారమే. దాని అందులో చేపుకున్నవారికి చేసుకున్నంత. ఇందులో బ్లాక్‌మార్కెటీకు అస్కారం లేదు" అన్నాడు మూర్తి.

ఎట్టి కొప్పలు చెప్పుకోకుండా పరైనా ఒక పని చేసే రాధాకృష్ణమూర్తి యువకులందరికీ ఆదర్శప్రాయుడు! (ఎస్.బి.యు)

300 పారిశ్రామిక శిక్షణ సంస్థలో విద్యార్థులకు శిక్షణావకాశాలు

ద్వితీయ అఖిల భారత ప్రావీణ్యపు పోటీ

న్యూఢిల్లీ, మార్చి 18

పారిశ్రామిక శిక్షణ సంస్థల తాలూకు ద్వితీయ అఖిల భారత ప్రావీణ్యపు పోటీలలో ఉత్తమ స్థానం సంపాదించిన రాష్ట్రానికి అఖిల భారత షీల్డు ఇతర స్థానాలు సంపాదించిన వారికి ద్వితీయ,తృతీయ బహుమతులు ప్రదానముచేసే నిమిత్తము ఉపాధి కల్పన, శిక్షణ వ్యవహారాల డైరెక్టరు జనరల్ కార్యాలయము ఏర్పాటు చేసిన సమావేశములో ప్రసంగిస్తూ కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య క్రింది స్థాయిలో పారిశ్రామిక ప్రావీణ్యము పెంపొందింప చెయ్యడానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి జరుపుతున్నదనీ, నైపుణ్యము సంపాదించిన కార్మికుల శిక్షణ నిమిత్తము అఖిల భారత పథకము ఒకటి రూపొందించడము జరిగిందనీ, ఒక వంక పారిశ్రామిక శిక్షణ సంస్థలలోనూ మరొకవంక ఆయా పరిశ్రమలలోనూ విద్యార్థులకు శిక్షణావకాశాలు కల్పించబడినాయనీఅన్నారు.

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆయన తమ అధ్యక్షోపన్యాసములో దేశములో 800 సంస్థలలో మొత్తము 90,000మందికిపైగా శిక్షణ ఇవ్వడము జరుగుతున్నదనీ, ఇప్పటికంటె ఇంకా ఎక్కువ మందికి శిక్షణ ఇవ్వడానికిగాను కృషి జరుగుతున్నదనీ, చతుర్థ ప్రణాళిక ఆఖరు నాటికి రెండు లక్షలమంది విద్యార్థులకు ఇటువంటి శిక్షణావకాశాలు కల్పించబడగలవని తాము ఆశిస్తున్నామనుకూడా తెలియచేశారు.

ఈ విస్తరణ కార్యక్రమము మూలముగా ప్రమాణాలు పడిపోయే ప్రమాదము గురించి ప్రస్తావిస్తూ కేంద్రమంత్రి విద్యార్థుల ప్రావీణ్యపు ప్రమాణాలు పడిపోకుండా నివారించేందుకు ఇటువంటి పోటీలు ఏర్పాటు అవుతున్నాయనీ, వీటి మూలముగా శిక్షణార్థుల ప్రావీణ్యము పెంపొందింపచెయ్యడానికి రోహదము కలుగుతుందనీ ఆయాపరిశ్రమలు, శిక్షణ సంస్థల మధ్య సహకారము నెలకొనడము ఈ శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి గమనింపదగిన అంశమనీ అన్నారు. పాఠ్యక్రమం, ప్రమాణాలు నిర్ణయించడములో పరిశ్రమల యజమానుల సహాయ సహకారాలు లభిస్తున్నాయి. ఈ అఖిల భారత పోటీల నిర్వహణలో ఆయాపరిశ్రమల ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి కృషి చెయ్యడం జరిగింది.

లఘు పరిశ్రమలకు శ్రీ టి.ఎన్. సింగ్ హామీ

న్యూఢిల్లీ, మార్చి 18

దుక్కి ఇనుము సరఫరా సక్రమముగా లేదనే కారణముతో లఘు పరిశ్రమలు ఇబ్బందిపడే పరిస్థితి ఏర్పడకుండా ప్రభుత్వం తగు చర్యలనైనా గలదని పరిశ్రమలు సక్రమముగా నడుపుతున్నాయి కేంద్ర మంత్రి శ్రీ టి.ఎన్. సింగ్ లోకసభకు హామీ యిచ్చారు.

శ్రీ టి. ఆర్. రావ్

కూడా దమ్ములోనే వేస్తాడు. ఎకరాకు 150పౌనుల చొప్పున అమ్మోనియం సల్ఫేటు రెండు మోతాదులలో నాటువేసేముందు. కలుపుతీసేటప్పుడు వేశాడు. మూడుసార్లు పైపాటు పనిముట్టును తోలి కలుపు తీయించాడు. తెల్లకంకి పురుగునుండి రక్షణ కోసము నారుమడి మీద ఒకసారి, పైరు మీద రెండుసార్లు ఎండిన్ చల్లాడు. మెడ విరుపు (అగ్గి) తెగులురాకుండా లోర్డో మిశ్రణం నారుమడి మీద పైరు మీద ఒక్కొక్కసారి చల్లాడు. వరిని వరుసలలోనే ఊడుస్తాడు. ఇంతశ్రద్ధ తీసుకొని శాస్త్రీయమైన పద్ధతులలో కృషి చేసిన మూర్తికి ఎకరాకు 40 బస్తాల (80 మణుగుల) వరిధాన్యం చొప్పున లభించిందంటే ఆశ్చర్యమే ముంది? చుట్టుపక్కల రైతులందరూ ఎకరాకు 15 బస్తాలకన్న ఎక్కువ వరి దిగుబడిని సాధించలేకపోతున్నారు.

మూర్తి తన పొలంలో అనేక కొత్త ప్రయోగాలు చేయ నారంభించాడు. క్రొత్త క్రొత్త పైరులను పండించాడు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి సాయంతో, గత సంవత్సరం శీతకట్టున, ఎకరా పొలంలో వేరుశెనగ, అర ఎకరాలో దక్కను సుంకమొక్క నాటాడు. ఇంకో అరఎకరాలో ఆయంట్ నేపియర్ గడ్డినివేశాడు.

వ్యవసాయ శాఖవారి నుండి "టి.ఎం.వి-2" అన్న ఉత్తమ వేరుశెనగ వంగడపు విత్తనాలను తెచ్చాడు. వరికి వలెనే శ్రద్ధగా కృషి చేశాడు. ఏనం బరులో వరిరోయగానే పొలాన్ని ఆరుసార్లు బాగా కలియదున్ని, అందులో ఎకరాకు 125 పౌనుల సూపర్ ఫాస్ఫేటు 50పౌనుల అమోనియం సల్ఫేటు విత్తనాలు విత్తేటప్పుడు సాళ్ళలో వేశాడు. ఆ తర్వాత పైపాటు చేసేటప్పుడు ఎకరాకు మరొక 50పౌనుల అమోనియం సల్ఫేటు వేశాడు. శుభ్రముగా కలుపు తీయించి పైపాటు చేయించాడు. మొదటి నెలలో వారానొకసారి, రెండవనెలలో పదిరోజులొక్కసారి నీరుపెట్టాడు. పాలిపురుగులాటి వాటిని మట్టుపెట్టడానికి, ముందుగానే ఎండిన్ చల్లాడు. ఎకరాకు 2000 పౌనుల వేరుశెనగ కాయలు లభించాయి! మొదట మూర్తి ప్రయత్నంచూసి ఎగతాళిచేసిన రైతులే ఇప్పుడు రహస్యంగా ఆలోచిస్తున్నారట. తామూ వేరుశెనగను పండిద్దామని!

సంకర మొక్కజొన్న కూడా ఇట్లాగే మంచి ఫలితం ఇచ్చింది. ఎక్కువ విస్తీర్ణంలో దానిని పండించ నిశ్చయించాడు మూర్తి.

హైదరాబాదు నగరము సమీపాన వున్నందున కాయగూరలకు మంచి గిరాకీ వుంటుందన్నఆలోచనతోఅతడు టొమాటో, వంగ, కాలీఫ్లవర్, మిర్చి, క్యాబేజి లాటివి 10 ఎకరాలలో పండిస్తున్నాడు. వాటినుండి ఎకరాకు 1000 రూపాయల ఆదాయము వస్తుందట. 1964 లో హైదరాబాద్‌లో జరిగిన ఆలిండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషనులో అతడు తన పొలంలో పండిన కూరగాయలను ప్రదర్శించి ప్రథమ బహుమతి పొందాడు!

మూర్తి మూడు సంవత్సరాలనాడు 2 ఎకరాల కొత్తభూమిలో ద్రాక్ష తోటవేశాడు. అతర్వాత మరో రెండు ఎకరాలలో ద్రాక్షను వేశాడు. మొదట వేసిన తోట పంట గతవేసవిలోఅమ్మింది. ఏపద్ధతిని ద్రాక్షపెంచితే లాభసాటిగా వుంటుందో తెలుసుకోవడానికై మూర్తి తొమ్మిదెకరాలమేర పందిరి పద్ధతిని 1/2 ఎకరా మేర దడిపద్ధతిని, ఇంకో అర ఎకరాలో టెలిఫోన్ పద్ధతిని ద్రాక్షతీగెలను పాకిస్తున్నాడు. అట్లాగే పరకందాక్ష ఎక్కువ దిగుబడి నిస్తుందో కనుక్కోవడానికై గులాబీ గ్రాన్‌కోల్డన్ సెలక్షన్ నెం. 7 అనాబెషాషీ రకాలను పెంచుతున్నాడు. మొదటిరావు అతడికి 5000 రూపాయల నిచ్చింది!

"వ్యవసాయమూ వ్యాపారమే. దాని అందులో చేపుకున్నవారికి చేసుకున్నంత. ఇందులో బ్లాక్‌మార్కెటీకు అస్కారం లేదు" అన్నాడు మూర్తి.

ఎట్టి కొప్పలు చెప్పుకోకుండా పరైనా ఒక పని చేసే రాధాకృష్ణమూర్తి యువకులందరికీ ఆదర్శప్రాయుడు! (ఎస్.బి.యు)

హోంగార్డులు

హైదరాబాద్, మార్చి 18

హోంగార్డులుగా చేరిన ప్రభుత్వ ఉద్యోగులను వారు హోంగార్డుల సంస్థలో ప్రవేశము పొందిన మూడు సంవత్సరాలలోగా బదిలీ చేయకూడదనీ, అయితే ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఇటువంటి బదిలీలు అవసరమైన సందర్భాలలో మాత్రము ఆ పని చేయవచ్చునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలియచేసింది. అయితే సాధారణ పద్ధతిలో (శిక్షణ ముగిసిన తరువాత) హోంగార్డుల సంస్థ పనిచేస్తున్న ప్రదేశానికి బదిలీ చేయడములో అటంకమేమీ ఉండదు.

దుర్గాపూర్ కాంగ్రెసు మహాసభలు

హిందూస్థాన్ స్టీల్ సంస్థ ప్రదర్శనపై లోకసభలో ప్రశ్న

న్యూఢిల్లీ, మార్చి 18

దుర్గాపూర్ కాంగ్రెసు మహాసభ జరిగిన సందర్భములో హిందూస్థాన్ ఉక్కుకర్మాగారంవారు యేర్పాటు చేసిన ప్రదర్శనానికి అయిన ఖర్చు కాంగ్రెసుపార్టీ లక్ష్యాల కోసమే నిర్మాణనిష్టురత్వము, శ్రీ హనుమంతయ్య నిన్న లోకసభలో ఆరోపించారు.

కేంద్రపరిశ్రమల శాఖా మంత్రి శ్రీ యస్. నిజలింగప్ప ఆ ఆరోపణను నిరాకరిస్తూ అలాంటి మహాసభలలో పరిశుభ్రత పరిశ్రమలే కాకుండా ప్రయివేటుసంస్థలు కూడా ప్రదర్శనలేర్పాటు చేస్తాయని అన్నారు.

కొత్తచిట్టీల జాబితా ప్రారంభమయినది

ప్రతినెల చందా	చిట్టీల విలువలు షార్టుటరమ్ (25 నెలలు)	లాంగ్‌టరమ్ (50 నెలలు)
రు. 20-00	రు. 500-00	రు. 1000-00
రు. 30-00	రు. 750-00	రు. 1500-00
రు. 50-00	రు. 1250-00	రు. 2500-00
రు. 100-00	రు. 2500-00	రు. 5000-00

నేడే చేరండి

మార్గదర్శి

చిట్‌ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్

అలిద్ సెంటర్, హైదరాబాద్-1. | ఫోన్: 46225.

(Kiron.)

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

నెం. 67/2/1965/CATG/KZJ/18

కాజీపేట స్టేషన్‌లో డిపార్టుమెంటల్ కాంటరింగ్ యూనిట్‌కు 1-4-65 నుండి ప్రారంభించి 6 మాసముల కాలమునకు దిగువ వస్తువుల సరఫరాకు సెట్టుకు రు. 2/- చెల్లించి సికింద్రాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ (క్యాటరింగ్) కార్యాలయము నుండి పొంది నిర్ణీత ఫారములలో టెండర్లు పంపవలెను.

వరుస సంఖ్య	వివరము
1	ముడిపదార్థములు (బియ్యం, పప్పులు) మొదలగునవి,
2.	మాంసాహార పదార్థములు (గుడ్లు మటన్) (గుడ్లకు, కోళ్ళఫారములనుండి వచ్చే టెండర్లకు ప్రాధాన్యం)
3.	పేరి ఉత్పత్తులు.
4.	బొగ్గు, వంటచెఱకు.
5.	స్వచ్ఛమైన వెన్న (నెయ్యి తయారికి కల్తీలేని తెల్లనిది,
6.	ఉల్లిగడ్డ, ఆలుగడ్డ (8 మాసములు మాత్రమే)

సమూనాలతో టెండర్లు సీల్డుకవర్లలో (సీల్డు సీసాలలో ముడిపదార్థములకు 3 సెట్లలో) పంపవలెను. టెండర్లు 22-3-65 మధ్యాహ్నం 15-0 గం॥ తీసుకొని అదేరోజు మధ్యాహ్నం 16-15 కు తెరువబడును. టెండర్ ఫారములు 20-3-65 మధ్యాహ్నం 14-0 గం॥ వరకు పనిరోజులలో ఇవ్వబడి కోరబడిన పైకం డివిజనల్ పేమాస్టర్, సికింద్రాబాద్ వారికి 20-3-65 మధ్యాహ్నం 15-0 గం॥ వరకు స్వీకరించబడును.

సెంట్రల్ రైల్వే-టెండర్ నోటీసు

నెం: 68/2/1965/Catg/SC/47

సికింద్రాబాద్ స్టేషన్‌లో గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ డైనింగ్ కార్ సర్వీసుకు 1-4-65 నుండి ప్రారంభించి 6 మాసముల కాలమునకు దిగువ వస్తువుల సరఫరాచేయుటకుగాను సెట్టుకు రు. 2/- చెల్లించి సికింద్రాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ (క్యాటరింగ్) కార్యాలయమునుండి పొంది నిర్ణీత ఫారములో టెండర్లు పంపవలెను.

వ.నం.	వివరము
1.	ముడిపదార్థములు (బియ్యం, గోధుమపిండి, పప్పులు)
2.	మాంసాహార పదార్థములు (గుడ్లు మరియు మటన్) (గుడ్లకొరకు - కోళ్ళ ఫారములనుండి వచ్చే టెండర్లకు ప్రాధాన్యం)
3.	పేరి బ్రెడ్
4.	బార్‌కోల్
5.	స్వచ్ఛమైన వెన్న (నెయ్యి తయారికి కల్తీలేకుండా తెల్లనిది)
6.	రిఫైండ్ వేరుశనగనూనె
7.	ఫ్రేజెన్ వాటర్స్
8.	ఉల్లిగడ్డ మరియు ఆలుగడ్డ (8 మాసములు మాత్రమే)

సమూనాలతో టెండర్లు సీల్డుకవర్లలో (సీల్డు సీసాలలో ముడిపదార్థములకు 3 సెట్లలో) పంపవలెను. టెండర్లు 22-3-65 మధ్యాహ్నం 15-0 గం. తీసుకొని అదేరోజు మధ్యాహ్నం 15-15 కు తెరువబడును. టెండర్ ఫారములు 20-3-65 మధ్యాహ్నం 14-0 గం. వరకు పనిరోజులలో ఇవ్వబడి కోరబడిన పైకం డివిజనల్ పేమాస్టర్, సికింద్రాబాద్ వారికి 20-3-65 మధ్యాహ్నం 15-0 గం. వరకు స్వీకరించబడును.

ఉదరాంత్రపై చంటిపిల్లల సమస్త

అనాసలు, వివర్ అండ్ స్లీనువ్యాధులునివారించి ఆరోగ్యవంతులుగాచేయును

అమృతసంజీవినిమాత్రలు

గర్భిణిస్త్రీలకు

కలుగు సమస్త వ్యాధులనుపోగొట్టితల్లికి గర్భస్థశిశువునకు, బలముకలిగించి సుఖప్రసవము కలుగజేయును, 3 మాసముదలు ప్రసవించువరకు ప్రతిగర్భిణీస్త్రీ సేవించతగినది

పొన్నాడ గోపాలకృష్ణమూర్తి

మేనేజింగ్ ప్రొప్రయిటర్

శ్రీభుజంగరాయ్ వైద్యశాల

తాళ్ళపూడి (పోస్టు) తూర్పుగోదావరిజిల్లా



బొగ్గారోథర్మల్ విద్యుత్ కేంద్రదృశ్యం

గ్రామ సీమలకు విద్యుద్దీప సౌకర్యం

మనభావి విద్యుదుత్పాదన పథకాలను రూపొందించడంలో ముఖ్యంగా పరిశీలించదగిన అంశం గ్రామ సీమలకు విద్యుత్సౌకర్య కల్పన. దేశములోని సుమారు అయిదు లక్షల గ్రామాలలో 8 శాతానికి మాత్రమేఅంటే దాదాపు 45 లక్షల గ్రామాలకు మాత్రమే తృతీయ ప్రణాళిక ఆఖరునాటికి విద్యుత్సౌకర్యం కల్పించబడుతుంది. గ్రామ ప్రాంతాలలో విద్యుదవసరాలు తక్కువగా వుండడం, వాటికి విద్యుత్సరఫరా మార్గాలు వేయడానికయ్యే అధికఖర్చు గ్రామసీమల వైద్యుతీకరణ కార్యక్రమానికి అడ్డంకిగా పుటున్నాయి. అయితే, ఈ అడ్డంకులను అధిగమించి పల్లెపట్టులలో ఆర్థికాభివృద్ధి కృషిని యితోధికం చేసేందుకూ, వ్యవసాయోత్పత్తిని పెంపొందించేందుకూ విద్యుత్ సౌకర్యాలను విస్తృతముగా కల్పించవలసిన అవసరం వుందనడంలో సందేహంలేదు.

గ్రామ ప్రాంతాలలో విద్యుత్సౌకర్యాలను త్వరితగతిని విస్తృతపరిచేందుకు సేద్యపు నీటిసౌకర్యాలు, విద్యుత్ వ్యవహారాల మంత్రిత్వశాఖ అనేక చర్యలు తీసుకుంటుంది వీలయినంత తక్కువ ఖర్చుతో యీ సౌకర్యము కల్పించవలసిన అవసరాన్ని కూడా దృష్టిలో వుంచుకోవడం జరుగుతోంది.

రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి గ్రామసీమల వైద్యుతీకరణ కార్యక్రమాల రూపొందిస్తారు. వచ్చే అయిదేళ్ళలోనూ అదనముగా ఒకలక్ష గ్రామాలకు విద్యుత్సౌకర్యం కల్పించాలని లక్ష్యం నిర్దేశించబడింది. అంతేకాదు, ప్రతిరాష్ట్రంలోనూ నాలుగో ప్రణాళిక అంతమయ్యేనాటికి కనీసం 20 శాతం గ్రామాలకు విద్యుత్సౌకర్యము కల్పించాలని కూడా తలపెట్టారు. ఈ కార్యక్రమాన్ని రూపొందించేందుకుగాను కేంద్ర జల, విద్యుత్సంఘానికి చెందిన ఇద్దరు అధికారులు ప్రతి రాష్ట్రాన్నీ సందర్శిస్తారు.

గ్రామసీమల వైద్యుతీకరణ కార్యక్రమంలో చెన్నరాష్ట్రం అగ్రస్థానం వహించింది. ఈకార్యక్రమములో పాల్గొనే నిబ్బందికి తర్ఫీదు యివ్వడం ద్వారా యీ కార్యక్రమం నిర్వహణ వ్యయాన్ని మద్రాసు రాష్ట్రం తగ్గించవలసింది. ఇలా యీ నిబ్బందికి తర్ఫీదు యివ్వడానికి అన్ని రాష్ట్రాలూ సంకల్పించాయి. కీలక్ నిబ్బందికి ఢిల్లీలో శిక్షణ గరుపుతారు.

వివిధ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలుల కవసరమయ్యే సాధనసామగ్రులను ఏకలాటున ఖరీదు చేయడానికేర్పాట్లు గావించడం ద్వారా యీ కార్యక్రమ నిర్వహణ వ్యయాన్ని తగ్గించ ప్రయత్నిస్తున్నారు. ఇందువల్ల కాలహరణం వుండదు కూడా.

....—

'ఐదేండ్లు పనిచేసినా తబాదిలా కాని ఐ. ఎ. యస్. అధికార్లు

కేంద్ర సచివాలయంలో 28 మంది ఉన్న వైనం

న్యూఢిల్లీ, మార్చి 18

కేంద్ర సచివాలయంలో ఐదేళ్ళకు పైగా ఒక స్థానంలో ఉద్యోగం కొనసాగిస్తున్న అధికారులు 28 గురు వున్నారని నిన్న రాజ్యసభ లో శ్రీ అబ్దుల్ ఘనీ (ఇండి)కి సమాధానమిస్తూ డిప్యూటీ హోం మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా చెప్పారు.

రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా కేంద్ర ఉద్యోగాలలోకి ఈ ఉన్నతోద్యోగులను నియమించేందుకు కోటా పద్ధతిని అనుసరించాలని శ్రీ గోపాల విజయ వర్గీయ సలహా ఇచ్చారు.

రాష్ట్రాలను ఈ విషయంలో ఎప్పటికప్పుడు కేంద్రం సంప్రదిస్తూనే వుందని అన్యాయం జరిగే ప్రశ్న వుదయించదని కేవలం కేంద్ర సచివాలయంలో మాత్రం సెక్రటరీలు ఇంకా అదనపు సెక్రటరీలను మాత్రమే ఐదేళ్ళకు పైగా ఒకేస్థానంలో ఉద్యోగం కొనసాగిస్తున్నామని దేశవ్యవహారాల మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ చెప్పారు.



పంజాబ్‌లోని ఒక గ్రామంలో విద్యుచ్ఛక్తి సాయంతో చొప్పకత్తిరింపు యంత్రాలునడుపబడుతున్నాయి.



పంజాబ్ ఢిల్లీ ప్రాంతాలలోని పెక్కు పరిశ్రమలకు భాక్రా నంగల్ ప్రాజెక్టు జీవం పోస్తున్నది.

వార ఫలములు

శ్రీ మదాచార్య రఘునాథ చక్రవర్తి

14-3-1965 ఆదివారము నుంచి 20-3-1965 శనివారం వరకు

గ్రహగతి: మేషములో గురుడు- వృషభములో రాహువు- సింహంలో కుజుడు- వృశ్చికములో కేతువు- కుంభములో శని 14 వరకు రవి 20 వరకు శుక్రుడు-మీనములో బుధుడు 14 నుంచి రవి 20 నుంచి శుక్రుడు- కర్కాటక,సింహ, కన్యా, తులలలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఈ వారము ఆనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని అనారోగ్యము, వైకల్యము, హాని, కలహము, త్రిప్పట సంప్రాప్తమవుతవి 14 వరకు ఆరోగ్యము 14 నుంచి వ్యయము 20 వరకు సంతోషము 20 నుంచి ఐశ్వర్యము 17, 18, 19 తేదీలు మంచివి. అశ్విని- ఆకస్మికరాజ సన్మానము. 16 బంధుదర్శనము, అధికవ్యయము ఇష్టమిత్రగోష్ఠిమధుర పదార్థ భక్షణము. 2 బంధుదర్శనము ధన లాభము. భరణి- వ్యాపారాది ఉద్యోగ మూలక ధన లాభము. 16 బంధుదర్శనము వ్యర్థముగా తిరుగుట. కృత్తిక- నూతన కార్యనిర్మాణము. 17 ఇష్టమిత్రగోష్ఠి కలసి వచ్చిన పని చెడుట.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధన ప్రాప్తితో అంతమవుతుంది. సంతోషప్రదమైనకాలము. కాని వైరము, శత్రుభీతి, దుఃఖము, ద్విగుణీకృత భీతి సంప్రాప్త మవుతవి. 14 వరకు జయము 14 నుంచి ఆరోగ్యము 20 వరకు అవమానము 20 నుంచి ఇనుమడించిన సంతోషము. 14, 15, 19 తేదీలు మంచివి. రోహిణి- మిత్రజనసల్లాపము. 17 బంధుదర్శనము శరీరశ్రమ. మృగశిర- వంచకులైన మిత్రులవల్ల మోసము. 14 ఇష్టమిత్ర గోష్ఠి, అరణ్యవస్తుప్రాప్తి. 18 ఇష్టమిత్రగోష్ఠి, ఇతరులవలన శ్రమ.

మిధునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కానివారాని, కుటుంబ అరిష్టము సంప్రాప్తమవుతవి. 14వరకు దరిద్రదశ 14 నుంచి జయము 20 వరకు స్త్రీలాభము 20 నుంచి అవమానము. 15, 16, 17 తేదీలు మంచివి. ఆర్ద్ర- ఆత్మబంధు వైషమ్యము. 14 బంధుదర్శనము, ధననిక్కచ్చి, ఇష్టమిత్రగోష్ఠి, ధన వ్యయము. 18బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము. పునర్వసు- ప్రాణమిత్రవైషమ్యము. 14 బంధుదర్శనము. రాజవార్తా ప్రసంగములు. 16 ఇష్టమిత్రగోష్ఠి, కార్యాటంకము. 19ఇష్టమిత్రగోష్ఠి. శయ్యాభోగము.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము సుఖముతో ప్రారంభమయి అనారోగ్యముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని క్లేశము, ధన నాశము. కార్యవిఘ్నములు, విడువని వ్యయము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 14 వరకు అనారోగ్యము 14 నుంచి దరిద్రదశ 20 వరకు భీతి 20 నుంచి స్త్రీ లాభము. 17, 18, 19 తేదీలు మంచివి. పుష్యమి- ధనవిషయమై ప్రయత్నము 15 బంధుదర్శనము. సుఖభోజనము, ఇష్టమిత్రగోష్ఠి, అన్యసహాయాపేక్ష. 19 బంధుదర్శనము, ధన లాభము. ఆశ్లేష- నూతన వ్యాపార ప్రయత్నము 15 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. 16 ఇష్టమిత్రగోష్ఠి, శుచియైన వస్త్రధారణ. 20 ఇష్టమిత్రగోష్ఠి, కేళీ విలాసము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1పాదము.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సంతాన శ్రేయస్సు ఒనగూడుతుంది. కాని హాని, దండుగలు, విరోధము, అనారోగ్యము సంప్రాప్తమవుతవి. 20 వరకుక్లేశము. 20 నుంచి భీతి, 19, 20 తేదీలు మంచివి. మఘ - యత్నకార్యదీక్ష. 16 బంధుదర్శనము. అమితాహార భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 20 బంధుదర్శనము ధన లాభము, పుట్ట - యత్నీకృత కార్యసాధనము. 16 బంధుదర్శనము అన్యకులజులతోపరిచయము. ఉత్తర-సంగీత సాహిత్య సరస సల్లాపముల యందు ఆసక్తి 17 ఇష్టమిత్ర గోష్ఠి బద్ధకము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని క్లేశము, ద్విగుణీకృత సంతాపము, హాని, వ్యసనము సంప్రాప్తమవుతవి. 14 వరకు శత్రునాశము 14 నుంచి ఆరోగ్యము. హస్త- ప్రయత్నముతో కార్య సాధనము. 17 బంధుదర్శనము భోజనము వల్ల నీరసము. చిత్త - ఆకస్మిక ధన వ్యయము. 14 ఇష్టమిత్రగోష్ఠి వింత వార్తలను వినుట. 18 ఇష్టమిత్ర గోష్ఠి విచిత్ర వస్తు సందర్శనము

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు

ఈవారము లాభముతో ప్రారంభమయి సుఖాంతమవుతుంది. జయప్రదమయిన కాలము. ఆభరణప్రాప్తి యుండగలదు. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని అపకీర్తి, పీడ సంప్రాప్తమవుతవి. 14 వరకు చిత్తచాంచల్యము 14 నుంచి శత్రువినాశం. 20 వరకు సుఖము, 20 నుంచి క్లేశం. 14, 15 తేదీలు మంచివి. స్వాతి - కించిద్ధనలాభము. 14 బంధుదర్శనము, ధన వ్యవహారములో ఆలోచన. ఇష్టమిత్ర గోష్ఠి ఘన కార్య ప్రయత్నము. 18 బంధు దర్శనము సంఘములో గౌరవము. విశాఖ - యత్నీకృత కార్యాలసత్వము. 14 బంధు దర్శనము ధన విషయమై ప్రయత్నము. 15 ఇష్టమిత్ర గోష్ఠి, అన్యసహాయాపేక్ష, 19 ఇష్టమిత్ర గోష్ఠి ఉల్లాసము.

వృశ్చికం:

విశాఖ 4వ పాదము,అనూరాధ, జ్యేష్ఠ

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. దరిద్ర దశ, దుఃఖము, అనారోగ్యము, ధననాశము, ద్విగుణీకృత భీతి, సంప్రాప్తమవుతవి. 14 వరకు లాఘవము 14 నుంచి చిత్త చాంచల్యము 20 వరకు శుభము 20 నుంచి సుఖము, 15, 16, 17 తేదీలు మంచివి. అనూరాధ - క్రయ విక్రయ మూలక ధన లాభము. 15 బంధు దర్శనము రాజ జన సల్లాపము. ఇష్టమిత్రగోష్ఠి, సాహస కార్యాచరణము. 19 బంధు దర్శనము ధన లాభము. జ్యేష్ఠ- రాజకీయ వ్యవహార జయము. 15 బంధు దర్శనము ధనలాభము, 16 ఇష్టమిత్ర గోష్ఠి. స్వకార్యానుకూల్యము 20 ఇష్టమిత్ర గోష్ఠి చిత్రవస్త్రధారణ.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి ప్రమాదముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద ఇనుమడించియుంటుంది. కాని క్లేశము. విడువనివ్యయము సంప్రాప్తమవుతవి. 14 వరకు ముప్పిరిగొన్న సంపద 14 నుంచి లాఘవము 20 వరకు ఇనుమడించిన సుఖము. 20 నుంచి ఇనుమడించిన శుభము. 17, 18, 19 తేదీలు మంచివి. మూల- రాజకీయ వ్యవహార జయము. 16 బంధు దర్శనము అప్రియ వార్తాశ్రవణము. ఇష్టమిత్ర గోష్ఠి శయ్యాభోగము. 20 బంధు దర్శనము మానసోల్లాసము పూర్వాషాఢ - మిత్రజన సహాయము. 16 బంధు దర్శనము అనవసర ప్రసంగములు. ఉత్తరాషాఢ- స్వాధికారాభివృద్ధి. 17 ఇష్టమిత్రగోష్ఠి మనో వైకల్యము.

మకరం:

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు,

ఈవారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కాని ఇనుమడించిన హాని, ఇనుమడించినవ్యయము, భీతి సంప్రాప్తమవుతవి. 14 వరకు ఇనుమడించిన భీతి 14 నుంచి సంపద 20 వరకు అదృష్టము 20 నుంచి రెట్టింపు సౌఖ్యము, 14, 15, 19, 20 తేదీలు మంచివి. శ్రవణం - స్వప్రజ్ఞా కార్యాలోచనము. 17 బంధుదర్శనం, పుణ్యకర్మాచరణ. ధనిష్ఠ - అకారణ శత్రుత్వము. 14 ఇష్టమిత్ర గోష్ఠి శౌర్యము. 18 ఇష్టమిత్ర గోష్ఠి చపలత్వము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని ద్విగుణీకృత ఆపద. ద్విగుణీకృత కలహము సంప్రాప్తమవుతవి. 14 వరకు చలనము 14 నుంచి భీతి 20 వరకు ఆరోగ్యము 20 నుంచి అదృష్టము. 14, 15, 18, 17 తేదీలు మంచివి. శతభిషం- విచిత్రవస్తు లాభము. 14 బంధుదర్శనము, ధనప్రాప్తి. ఇష్టమిత్రగోష్ఠి, అలసట. 18 బంధు దర్శనము, మృదుమధురపదార్థ భక్షణము. పూర్వాభాద్ర- రాజకీయ వ్యవహార భీతి. 14 బంధుదర్శనము, ధనలబ్ధి. 15 ఇష్టమిత్రగోష్ఠి, తొందర పనులు 19 ఇష్టమిత్రగోష్ఠి ప్రియ వస్త్రధారణ.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము నష్టముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని కలహము. నిర్బంధ పరిస్థితి, శోకము సంప్రాప్తమవుతవి. 14 వరకువ్యయం. 14 నుంచి చలనము, 20 వరకు ఐశ్వర్యము 20 నుంచి ఆరోగ్యము. 14, 20 తేదీలు తప్ప తక్కిన అన్నిరోజులూ మంచివే. ఉత్తరాభాద్ర - రాజకీయ వ్యవహారాటంకము. 15 బంధు దర్శనము ధనలాభము ఇష్టమిత్ర గోష్ఠి, కామచింత. 19 బంధు దర్శనము, ధన లాభము రేవతి - మిత్రజనవశకార్యానుకూల్యము. 15 బంధు దర్శనము, ధనలాభము. 16 ఇష్టమిత్రగోష్ఠిఉత్సాహము 20 ఇష్ట మిత్ర గోష్ఠి స్వేచ్ఛా విహారము.

'టైగర్'

బాలకృష్ణ అనే అబ్బాయికి ఆడుకోడానికి యెన్నో ఆట వస్తువులు ఉన్నాయి. అవే కాకుండా మూడు చక్రాల సైకిలు ఉంది. చిన్న మోటారు ఉంది. గుర్రం కూడా ఉంది. బొమ్మల సైన్యము కూడా ఉంది. అయితే ఇవన్నీ ప్రాణంలేని మరలే కదా అనుకుంటారేమో. వీటితోపాటు నిజమైన మంచికుక్కపిల్లకూడా ఉంది. బాలకృష్ణకు టైగర్ చెప్పలేనంత ఎక్కువ యిష్టం. టైగర్‌తో అస్తమానమూ బాలకృష్ణ ఆడుకుంటూ ఉంటాడు.

'టైగర్' అనేది ఇంగ్లీషు మాట కదా, దాని అర్థం మీకు తెలిసిందే — పెద్దపులి. అయితే బాలకృష్ణ తల్లిదండ్రులు టైగర్ అని పేరుపెట్టారు పెద్దపులిలాగా మీదపడి చీల్చి చెండాడాలని కాదు. కొత్తవాళ్ళు, దొంగలూ వస్తే వినేవాళ్ళకు గుండెలలో భయం పుట్టేటట్టు గంభీరంగా బొంగురు గొంతుతో మొరుగుతుంది. వాళ్లువిని అదురుకుంటారు. టైగర్ యెదుకా మొరుగుతోందని బాలకృష్ణ అమ్మా నాన్నా వాళ్లు బయటికివచ్చిచూస్తారు. కొత్తవాళ్లు కనిపించే సరికి మాట్లాడి పంపేస్తారు. వాళ్లు మాట్లాడుకుంటూన్నంత సేపూ టైగర్ మొరగకుండా ఊరికే ఉంటుంది. మాట్లాడటం అయి, వాళ్ళు వెళ్ళేటప్పుడు వాకిలివరకూ పంపివస్తుంది. మళ్ళీ వాళ్ళు ఎప్పుడైనా వస్తే స్నేహముగా చూసి సంతోషముగా తోక ఆడించి ఆహ్వానించి ఇంటిలోకి వెళ్ళి -- వాళ్లు వచ్చారన్నట్లు సన్నగా మొరుగుతుంది. తరువాత వాళ్ళు పిలిస్తే దగ్గరకు వెళ్ళి స్నేహముగా ఆడుకుంటుంది కూడా.

టైగర్ కాఫీరంగుగా ఉంటుంది. నున్నని తళతళలాడే బొచ్చుతో మెరుస్తూ ఉంటుంది. పొట్టికాళ్ళు గండుముఖం బంతిలా చెంగుచెంగునా ఎగిరి ఆడుతూ ఉంటుంది. ఒక్కోసారి పెద్దగా, ఒక్కోసారి చిన్నగా మొరుగుతూ ఉంటుంది. చూడటానికి ముద్దు వస్తూ ఉంటుంది. విశ్రాంతి తీసుకునేటప్పుడు ముందు కాళ్ళు చాచి కళ్ళు మూస్తూ తెరుస్తూ మత్తుగా పడుకుంటుంది. నిద్రవచ్చినప్పుడు చిన్నబిడ్డలా మైమరచి నిద్రపోతుంది. టైగర్ అందరికీ యెంతో యిష్టం. బాలకృష్ణకు మరీను. యెప్పుడూ టైగర్ బాలకృష్ణ వెంట ఉండవలసినదే. బాలకృష్ణ టైగరును యెత్తుకుంటాడు. ముద్దు పెట్టుకుంటాడు. సబ్బురుద్ది స్నానంచేయించటవల్ తడి తుడిస్తాడు. టైగర్ బాలకృష్ణమీద అలుగుతుంది. బతిమి చూడించుకుంటుంది. కొంటెగా అరుస్తుంది. ఆకలైనప్పుడు వెల్లికిలా పడుకొని కాళ్ళుచూపిస్తుంది. గోముచేస్తుంది యెటైనా వెళ్ళితే అడుగులు వాసనచూసి వెతుక్కుంటూ వెళ్ళి చివరకు కనుక్కుంటుంది. ఉదయము, సాయంత్రము లేత ఎండలో టైగర్- బాలకృష్ణా ఒకరొకరు కరుకరుముకుంటూ పచ్చిగడ్డిమీద పరుగులు తీస్తారు.

బాలకృష్ణ మంచంపక్కనే టైగర్ పక్కకూడా ఉంటుంది. ఒక్కొక్కరోజు పళ్ళెములో పాలు బాలకృష్ణే పొయ్యాలి, లేకపోతే టైగర్ తాగదు. అలాగే టైగర్‌కు పాలు పొస్తేనేగాని బాలకృష్ణ కాఫీతాగడు. అంత స్నేహం బాలకృష్ణకూ- టైగర్‌కూ!

అయితే ఒకరోజు ఏమయిందనుకున్నారు? తెలతెలవారుతూఉండగానే టైగర్‌కు నిద్ర మెలకువ వచ్చింది. తెలయెత్తి బాలకృష్ణవైపు చూసింది, ఇంకా నిద్రపోతూనే ఉన్నాడు. గుర్రుకూడా వినపడుతోంది. తెల్లవారబోతుంది. యింకా నిద్రపోవటం ఏం బాగుంటుంది" అనుకుంది, చెట్లమీద కాకులు "కా, కా"అని అరుస్తున్నాయి పిల్లి పహారీగోడమీద అటునుంచిఇటు నడిచి వెళ్ళింది యెక్కడికో. బయట రైతులు పొలాలకు వెళ్ళుతూ మాట్లాడుకోవటం వినిపిస్తూనే ఉంది.

టైగర్ నెమ్మదిగా లేచి వొళ్ళు సాగదీసుకొని, కళ్ళు విదిలించుకొని లోకఆడించి, ఇంటిలోనుంచి బయలుదేరింది. వాకిటిలోకి వచ్చి చూసింది. చీకటిపోయి వెలుతురు గబగబా వస్తోంది. మంచుపడి, కరిగి పోతోంది. చెట్లూ, నేలా దూరంగాకనపడుతున్నదంతా యెరుపుతో అందముగా ఉంది. చల్లనఅంతా వెచ్చన అవుతూ గమ్మత్తుగా ఉంది టైగర్‌కు హుషార్ యెక్కువయింది. యెటుతోస్తే అటు వెళ్ళింది. మొదట యింటి ప్రక్కగా ఉన్న గల్లీలోకి మళ్ళి అలా కొంత దూరం పోయింది. ఇంకో గల్లీ కనిపించింది. ఆగల్లీలోకి వెళ్ళింది. అంతా కొత్త. గల్లీలు, ఇళ్ళూ, మనుషులూ సర్వమూ కొత్తగానే కనిపించాయి. నింతగా చూస్తూ అలా వెళ్ళుతూనే ఉంది. ఆతరువాత వీధికుక్కలు గుంపుగా మొరుగుతూ వెంటపడినాయి. మొదట మొరిగింది. కాని చివరకు భయంవేసి పరుగెత్తి పరుగెత్తి అలిసిపోయింది. వీధి కుక్కలు మరీ దగ్గర కొచ్చాయి. ఇక అవి చంపేస్తాయనుకుంది టైగర్. భయముతో ఒక కనపడిన ఇంటిలోకి దూరింది. కుక్కలు కూడా లోపలికి వచ్చాయి. కానీ ఆఇంటివాళ్లు ఆ పెద్ద కుక్కలను వీధిలోకి తరిమేసి టైగర్‌ను ప్రేమగా ఒడిలోకి తీసుకున్నారు. ఎక్కడిదో పాపం కుక్కపిల్ల తప్పిపోయి కొని వచ్చిందనుకున్నారు. బాగా దీవుని మిరిభయము పోగొట్టారు. పాలుతెచ్చి గిన్నెలోపోసి ముందు పెట్టారు. కాని టైగర్ ముట్టలేదు. వాళ్ళు 'కొత్తగదా, బాగలేదు' అనుకున్నారు.

రెండు రోజులు అక్కడే ఉండి పోవలసి వచ్చింది. టైగరుకు ఇల్లు ఎటుందో తెలియలేదు. వీళ్ళు వదిలి పెట్టటము లేదు, ఎలాగా" అనుకుంటూ, బాలకృష్ణను జ్ఞాపకము చేసుకుంటూ, ఆ రెండు రోజులూ ఆలోచిస్తూనే ఉంది.

రెండు రోజులు గడచి పోయాయి. మూడోరోజు తెల్లవారక మునుపే, ఎవరూ చూడకుండా ఆ ఇంట్లో నుంచి బయటికి వచ్చేసింది. అడుగులు వాసన చూసుకుంటూ, గల్లీల గుర్తు చూసుకుంటూ, వీధికుక్కలు చూడకుండా తప్పించుకుంటూ, ఇల్లు చెత్తుకొని, ఎలాగైతే కష్టముమీద, ఇంటికి చేరుకుంది. అప్పటికి ఎండ బాగాపైకి వచ్చేసింది.

టైగర్ ఇంటికి రావటమే ఆలస్యం బాలకృష్ణ ఎత్తుకున్నాడు. అందరూ వచ్చి "ఎక్కడికి పోయావ్ టైగర్" అని అడిగారు.

టైగర్‌కు ఏమీ చెప్పాలేని తెలీక అందర్నీ ప్రేమగా చూసింది. దానికళ్ళనిండా ఉన్న కన్నీటిని వాళ్లు చూసి మవునం వహించారు.

— అన్నయ్య



గాంగువాల్ విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రం

కర్నాల్ సమీపంలోని ఒక గ్రామంలో రైతులు విద్యుచ్ఛక్తి కళకళలాడింపచేస్తు[illegible]

శ్రీవాత్సవ, కొక్కొండ సత్యవతికి అకాడమీ బహుమతి

హైదరాబాద్, మార్చి 18

తంజావూరు తెలుగు కవులైన రఘునాథనాయకులు, నేమకూర వెంకటకవి, ముద్దుపళనుల గురించి వైష్ణవ సాహిత్య విమర్శ గ్రంథానికయి 1963-64సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ ఇవ్వబోయిన 2 వేల రూపాయల బహుమతి శ్రీ యండమూరి సత్యనారాయణరావు (శ్రీ వాత్సవ), శ్రీమతి కొక్కొండ సత్యవతికి దక్కారు.

ఉఛాంట్‌కు న్యూయార్క్ నగర స్వర్ణపతక బహూకృతి

న్యూఢిల్లీ, మార్చి 18

న్యూయార్క్ నగర మహోన్నత బహూకృతి అయిన నగర స్వర్ణపతకం అక్కరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి ఉఛాంట్‌కు న్యూయార్క్ మేయర్ రాబర్ట్ ఎఫ్. వాగ్నర్ చిన్న బహూకరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుచ్ఛక్తి శాఖ

ఎగువ సీలేరు జలవిద్యుత్ పథకం

టెండరు నోటీసు

ఈ దిగువ సమాచారంపట్టిన పనులకు సీలువేసిన టెండర్లు శ్రీ సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎలెక్ట్రికల్ మరియు మెకానికల్) సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము సీలేరు, విశాఖ జిల్లావారికి 1-4-65 వ తేదీ మధ్యాహ్నం 3-30 గంటలవరకు పంపవచ్చును. టెండర్లు అదేరోజున సాయంత్రము 4-00 గంటలకు తెరువబడును.

వ. నెం.	పనిపేరు	పని మొత్తం	ధరావతు సొమ్ము	కంట్రాక్టు వివరం	టెండరు సెట్టుఖరీదు
1	విశాఖపట్నం రేవు మరియు నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషనులనుండి భారీ పవర్ హౌస్ సామానులు (Heavy Packages) పోర్టు మరియు రైల్వే అధికారులనుండి విడిపించుకొని సీలేరు ప్రాజెక్టుకు రవాణా చేసి దింపుట.	రు. 2,00,000/-	రు. 5,000/-	తె-2	రు. పై. 5-10

సూచన:- విద్యుత్‌శాఖ చీఫ్ ఇంజినీరు (ప్రాజెక్టు అండ్ రోడ్డు) వారివద్ద ఇదివరకే రు. 50,000 ల మొత్తము ధరావతుచేసి అవసరమైన బాండ్లు వ్రాసియుంచిన టెండరర్లు ఎస్టిమేటు విలువలో 1 శాతము మాత్రము ధరావతు చెల్లించిన చాలును.

టెండరు సెట్టు ఖరీదు ప్రభుత్వ బ్యాంకులలోగాని, సబ్ ట్రెజరీలలోగాని లేదా సీలేరు సూపరింటెండింగ్ ఇంజినీరు (ఎలెక్ట్రికల్ అండ్ మెకానికల్) వారి ఆఫీసునకు మరియార్డరుద్వారాగాని ఈక్రింది శీర్షికలో జమకట్టవచ్చును.

"P W III - Other Remittances - Receipts on account of Superintending Engineer (Electrical & Mechanical) U. S. H. E. Scheme, Sileru, Vizag Dt"

టెండరుసెట్టు ఖరీదు మొట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు సదరు టెండరుసెట్టు 10-3-65 వ తారీఖునుండి పొందవచ్చును.

టెండరు షెడ్యూలుకొరకు దరఖాస్తు 29-3-65 వరకు తీసుకోబడును.

టెలిగ్రాములు: SEELENGER CHINTAPALLE

సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎలెక్ట్రికల్ అండ్ మెకానికల్) సీలేరు

ఎరువులు

మెదక్ జిల్లా, నర్సాపూర్, రామాయంపేట తాలూకాలకు, ఎరువులు, మిక్చర్స్, సూపర్ ఫాస్ఫేట్‌లలో మీకు కావలసిన వాటికై సంప్రదించండి:

కపూర్ అండ్ సన్స్

ఓంకార్ భవన్, కాచిగూడ, హైదరాబాద్.

A. A. ఫోన్: 44216.



పండుగకు పసందైన విందు
పండుగకు పసందైన విందు

సంవత్సరం స్టాక్ క్లియరన్స్ అమ్మకం

31-3-1965 వరకు మాత్రమే

వివిధ రకముల దుస్తులపై ప్రత్యేక తగ్గింపు

cali-cloth క్యాలికో 4-1-851 అబిడ్ రోడ్ హైదరాబాద్



హైదరాబాద్-ఎ

పోలవారం మార్చి 16

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం 7-30లాల్గుడి జయరామ్: వయొలిన్, 8-00 అం-వా, 8-15 అకాళవాణి గాయని గాయకబృందం, 8-30 సరస్వతి రాణి: ఖయాల్.

మ॥ 11-45 హైస్కూళ్ళకు, 12-15 హైదరాబాద్ బివతె, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 సరస్వతి రాణి: తుమ్రీ,భజన్, 1-30 చిత్రసీమ, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 మరాఠీ ప్రోతలకు, 2-10 ఉ-వా, 2-20 ముసీర్ ఖటూన్, పద్మా గోఖలే.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాదు బివతె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ బివతె, 8-40 పరిచయ పత్రం, 8-50 టుడే ఇన్ పార్లమెంటు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 రంజాన్ ఖాన్: సారంగి, 9-45 రసమయి, 10-00 భక్తిరంజని, 10-30 అం-వా.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-45 హైదరాబాద్ బివతె. 12-15 గానఝరి, 12-30 హైదరాబాదు ఎవతె, 1-00 సి. వరలక్ష్మి, 1-30 హైదరాబాద్ ఎవతె, 2-00 సి. వరలక్ష్మి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎవతె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వి. సరస్వతి: వీణ, 8-40 హైదరాబాద్ ఎవతె, 9-15 రవీంద్ర గీతాలు, 9-30 టి.ఎన్. రాజరత్నంపిళ్ళై: నాగస్వరం, 9-45 హైదరాబాద్ ఎవతె.

హైదరాబాద్-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (కేంద్ర)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం, 7-30 డి. రమాదేవి, ఎ. ఇందిరాదేవి, 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం, 8-30 హైదరాబాద్ ఎవతె.

మ॥ 11-30 వాద్య సంగీతము, 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమము భారతయుద్ధము-శల్యపర్వం ప్రసంగం, 1-00 డి. రమాదేవి, ఎ. ఇందిరాదేవి, 1-30 లలిత సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 గ్రామస్థుల కార్యక్రమము అవిరుద్ధ చరిత్రం, పురాణకాలక్షేపం ఎస్. రామకృష్ణశాస్త్రి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరి, 8-45 లలిత సంగీతము, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఫోక్, 9-25 విరామ సంగీతము, 9-30 లయ విన్యాసము, 9-45 రసమయి సాహిత్య కార్యక్రమము ఆంధ్ర వ్యాకరణ చరిత్ర ప్రసంగము, దువ్వూరి వెంకటరమణశాస్త్రి, 10-00 భక్తిరంజని: దాశరథీ శతకం, రామదాస్ కీర్తనలు, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన

అగ్నినిర్వాపక తైలముగా పత్తి నూనె

పత్తి మొక్కకుగల వివిధ ఔషధ గుణాలను గురించిన విపులిక

న్యూఢిల్లీ, మార్చి 18

అగ్నిప్రమాదములు తరిగినప్పుడు మంటలను చల్లార్చడానికి పత్తి విత్తనాల నుండి తీసిన నూనె బాగా పనికి వస్తుందనీ నూనె తేలియగా మిగిలినపిండిని ఎరువుగా ఉపయోగించవచ్చుననీ వ్యవసాయ పరిశోధనల భారతీయ మండలి విడుదల చేసిన ఒక వార్తాలేఖలో తెలుపబడింది.

పత్తి మొక్క మోళ్ళను సాధారణముగా మన దేశములో పటకారుగా ఉపయోగిస్తూన్నారు. ఈ మోళ్ళు చివికిన తర్వాత కంపోస్టుగాతయారుచేయడానికి ప్రయత్నాలు జరుగుతూన్నాయని కూడా అందు వివరించబడింది.

మన దేశములో సాలీనా 10 లక్షల టన్నుల పత్తి విత్తనాలు ఉత్పత్తి కియబడుతూన్నాయి. వీటిలో 50 వేల టన్నుల విత్తనాలు పశువుల కాహారముగా ఉపయోగిపబడుతూన్నాయి. 100 కి 5 వంతులు మాత్రమే నూనె తీయడానికి ఉపయోగింపబడుతూన్నాయి. ఈ నూనెను ఎక్కువగా ఆహార పదార్థాలను తయారు చేయడానికే ఉపయోగిస్తూన్నారు. పత్తి విత్తనాలు ఔషధముగా కూడా ఉపయోగిస్తున్నారు. ఈ విత్తనాల నుంచి తయారయిన కషాయాన్ని కొన్ని జ్వరాలకు ఉపయోగిస్తూనారు. ఒకటన్ను పత్తి విత్తనాలు 88 పౌనుల నూనెను 976 పౌనుల పిండిని ఇస్తుంది.

మద్రాసు రాష్ట్రములో పత్తి పూవుల ఆకర్షణ పత్రాలను కూరదినుగా ఉపయోగిస్తున్నారనికూడా ఈ వ్యవసాయ పరిశోధన మండలి తెలియజేస్తున్నది. శరీరము కాలినపుడు శరీరముపై లేచిన బొల్లలను మాన్పడానికి పత్తి పువ్వుల సారమును ఔషధముగా ఉపయోగిస్తున్నారట కొన్ని మానసిక వ్యాధులకు పత్తి పూవుల నుండి తీసిన సిరపు ఉపయోగిస్తారు.

పత్తిని కోసిన తర్వాత చెట్లపైమిగిలిన ఆకులను పశువులకు మేతగా ఉపయోగించడము సర్వసాధారణమే. ప్రత్యేకముగా పశువులకు మేతగా ఉపయోగిం చే పత్తిరకాలను పెంచి పశువులకు పోషక ఆహార పదార్థాలలో పత్తి ఆకులను కూడా చేర్చడానికి పరిశోధనల ద్వారా అవకాశము కలిగితే ముందు ముందు ఈరకపు పత్తి మొక్కలను పెంచవలసిన అవసరం ఎంతైనా హెచ్చుతుంది. వైద్యశాస్త్రరీత్యా పత్తి ఆకుల విలువ అమూల్యమైనది. ఇతర నారవస్తువులకంటే పత్తియొక్క ఉపయోగము ఎక్కువ అని అమెరికాలో శాస్త్రజ్ఞులు నిరూపించారు. యుద్ధపు రోజులలో దీనికి "కింగ్ కాట్" అని పేరుపెట్టారు.

జపాన్ ప్రదర్శనంలోని వస్తువుల కానుక

సాలార్ జంగ్ మ్యూజియం బాలల విభాగానికి

(మా విలేఖరి)

హైదరాబాద్, మార్చి 18

సాలార్‌జంగ్ మ్యూజియం వచ్చేసంవత్సరం ఏప్రిల్ నాటికి నూతన భవనాల్లోకి మార్చబడగలదని తెలుస్తున్నది. కోటిరూపాయల వ్యయముతో నిర్మించబడుతున్న ఈ భవనాల నిమిత్తం ఇప్పటికి 42 లక్షలు ఖర్చు అయ్యాయి. మరో 12 లక్షలు వ్యయపరిచి భవనాల తొలిదశ నిర్మాణము పూర్తిచేయాలనీ మ్యూజియంను ఆ భవనాల్లోకి తరలించిఆతరువాత నాల్గో ప్రణాళికలో భవనము పూర్తిదశను పూర్తిచేయాలనీ అధికారులు భావిస్తున్నారు.

ప్రస్తుతం నగరములో 15 వ తేదీ వరకూ ఉంటున్న జపాన్ ప్రదర్శనంలోని అనేక వస్తువులు సాలార్‌జంగ్ మ్యూజియంకు కానుకగా సమర్పించబడుతున్నట్లు కూడా మ్యూజియము డైరెక్టర్ శ్రీ వి. డి. కృష్ణస్వామి తెలియజేశారు. ఈవస్తువులను మ్యూజియం బాలరవిభాగంలో చేర్చుతారట.

ప్రభుప్రదర్శనాల నిలిపివేత

అసెంబ్లీలో వివరణ

హైదరాబాద్, మార్చి 18

జాతీయ అత్యవసరపరిస్థితి దృష్ట్యా పొదుపు కార్యక్రమము క్రింద 1963, 1964 నుండి జిల్లా, ప్రాంతీయ,రాష్ట్ర స్థాయిల్లో పశుప్రదర్శనాల్ని నిర్వహించడానిన్ని ప్రభుత్వము మానివేసినట్లు వ్యవసాయ మంత్రికి బదులుగా నేడు శాసనసభలో పబ్లిక్ వర్క్సు మంత్రి తెలియజేశారు.

రాష్ట్రములో మహబూబ్ నగర్, పాలకొండ, భావి, రాజేంద్ర నగర్, పలమనేడుల్లో ఐదు గొర్రెల పెంపకం క్షేత్రాలున్నాయనీ వాటికై 1963, 1964లో రూ 211656లు ఖర్చయ్యాయనీ కూడా శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి తెలిపారు.

×—

కేంద్ర ఉమేజువారు సమితి సమావేశం

శ్రీ డి సంజీవయ్య ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 18

కేంద్ర ఉమేజువారు సమితి సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ కార్మిక, ఉపాధి కల్పనా శాఖల కేంద్ర మంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఉమేజువార్ల చట్టం క్రింద న మోదు చేసుకున్న ఉమేజువార్ల సంఖ్య పెరిగిందనీ, అలే వారికిచ్చే శిక్షణలో "సిద్ధాంత శిక్షణ" విషయములో జాగ్రత్త వహించవలసి వుందనీ, రాష్ట్రాలలో ఉమేజువారివిషయాలలో సలహాలిచ్చేవారు దీని విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలనీ చెప్పారు.

ఉమేజువార్ల చట్టంలోని విశిష్ట లక్షణాలను పరిశీలించి గుర్తించనారంభించాయనీ, ఉమేజువారి శిక్షణ విషయంలో పారిశ్రామిక సంస్థల దృక్పథంలో గొప్పమార్పువచ్చిందనీ ఆయన అన్నారు. ఈ పథకం సరియైన యువకులను ఆకర్షించటం అవసరమనీ, పరిస్థితులు సక్రమంగా లేనిదే యిది విజయవంతం కాజాలదనీ మంత్రి చెప్పారు.

జీతాల రేట్లు, ప్రొబేషన్ కాలం, సెలవు నిబంధనలు, ఒప్పందం ప్రకారము తప్పని సరిగా సేవచేయవలసిన కాలం మొదలయిన వాటన్నిటినీ ముఖ్యంగా ఈ దృష్టితోనే పరిశీలించవలసి వున్నదని ఆయన అన్నారు. జీతాలను పెంపొందించటం అవసరమని మంత్రి భావించారు. ప్రొబేషన్ కాలాన్ని గురించి మాట్లాడుతూ ఆయన ఉమేజువారి లాభసాటిగా లేనప్పుడు ఎవరికీ నష్టం కలుగకుండా దాన్ని అంతమొందించటానికి మార్గము కనిపెట్టాలని చెప్పారు.

భారతదేశ భూభాగాలను తమవిగా చూపుతున్న పాకిస్తాన్!

చైనా అడుగుజాడల్లో నడుస్తున్న ఇస్లాందేశం

న్యూయార్క్, మార్చి 18

చైనా అడుగుజాడలలో సంతోషముగా నడుస్తున్న పాకిస్తాన్ తన ఇటీవలి దేశపటములో భారతదేశపు సరిహద్దుభాగాలకొన్నితమభూభాగాలుగా చూపుతూ ప్రత్యేకరంగులతో గుర్తులు పెట్టారని వెల్లడైనది.

ఈమధ్య వాషింగ్‌టన్ నుండి పాకిస్తాన్ రాయబార కార్యాలయం ప్రకటించిన ఒక పత్రికా ప్రకటనతోపాటు భారతదేశ ఉపఖండంలోని కాఠియావాడ్ ద్వీపకల్పంలోని అధికభాగాన్ని తమదిగా చూపుతున్న ఒక పాకిస్తాన్ దేశపటాన్ని విడుదలచేశారు.

ఈదేశపటంలో పశ్చిమ పాకిస్తాన్ ఇంకా తూర్పుపాకిస్తాన్ ప్రాంతాలకు వేసిని ఆకుపచ్చరంగు కాఠియావాడ్ (సౌరాష్ట్ర)కు కూడా వేసి తమ ప్రాంతములాగా చూపెడుతున్న పాకిస్తాన్ చర్య దురాక్రమణలాగాకనపడుతుంది. అలాగే కాశ్మీర్ ఆక్రమిత ప్రాంతాన్ని కూడా ఆరంగులోనే చూపుతూ మిగతాభారతీయకాశ్మీర్ ప్రాంతాన్ని యుద్ధవిరమణరేఖదగ్గరనుండి "వివాదగ్రస్త ప్రాంతంగా" సూచించారు.

పటంలో ఈవిధంగా గుర్తించబడిన భూభాగం కాఠియావాడ్ ద్వీపకల్పపు దక్షిణ ప్రాంతముగా స్పష్టముగా తెలుపుతూవుంది

ఓఖలా, జామ్‌నగర్, కాండ్ల, తదితర సరిహద్దు ప్రాంతాలనుండి ఈ ఆకుపచ్చరంగు గీతగీస్తూవుంది.

ఈరంగానే పాకిస్తాన్ తనపటంలో అఫ్ఘనిస్తాన్ భూభాగాలనుకూడ గీతల ద్వారా రష్యాకు దారాదత్తంచేసింది. భారత పశ్చిమ సరిహద్దుప్రాంతాలను తాకుతూవున్న రష్యా,చైనా,నేపాల్, సిక్కిం, భూటాన్ ప్రాంతాలను స్పష్టంగా చూపి అఫ్ఘనిస్తాన్‌ను చూపకపోవడం దురుద్దేశ్యాన్ని తెలుపుతుంది.

రాకపోకలు

రెవిన్యూశాఖ మంత్రి శ్రీయస్. రామచంద్రారెడ్డి మార్చి 14 వ తేదీన హైదరాబాదునుంచి బయలుదేరి జనగామ వెళ్తారు. అక్కడ మార్కెటు కార్యాలయం నూతన భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. అదేరోజు రాత్రి రాజధానికి తిరిగివస్తారు.

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి మార్చి 14 వ తేదీన హైదరాబాదు నుంచి బయలుదేరి జనగామ వెళ్తారు.సాయంత్రం అక్కడ హరిజనుల సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తారు. అదేరోజు రాత్రి రాజధానికి తిరిగివస్తారు. ఆమె మరునాడు 15 వ తేదీన హైదరాబాదునుంచి నార్కెట్‌పల్లికి వెళ్తారు. ఇక్కడ జిల్లా పరిషత్తుఉన్నత పాఠశాల వార్షికోత్సవాలలో పాల్గొనిఅదేరోజు రాత్రి రాజధానికి తిరిగివస్తారు.

వ్యవసాయశాఖా మంత్రి శ్రీ వి. బలరామిరెడ్డి మార్చి 14 వ తేదీన మనూర్ డెయిర్‌ఫారం స్థలాన్ని సందర్శిస్తారు. తరువాత జనగామలోనూతన మార్కెటు భవనానికి ప్రారంభోత్సవం జరిపి అదేరోజు రాత్రి రాజధానికి తిరిగి వస్తారు.

—....

సిద్దిపేట సాహితీ విశాసమండలి

సిద్దిపేట, మార్చి 18

సిద్దిపేట సాహితీ విశాస మండలి వృతీయవార్షికోత్సవం, కథానికా సంకలన గ్రంథావిష్కరణం 14 మార్చి ఆదివారము సాయంత్రము స్థానిక హైయ్యర్ సెకండరీ స్కూల్ ఆవరణలో రాష్ట్రన్యాయమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు నిర్వహిస్తారు. ప్రిన్సిపాల్ శ్రీయస్. కృష్ణమూర్తి అధ్యక్షత వహిస్తారు.

భారత దేశానికి శిశు ఆహారం విరాళం

లండన్, మార్చి 18

ఇండియా, కొరియా, ఆస్ట్రియాలలో పనిచేసే నిమిత్తం కిలకల డబ్బాల శిశు ఆహారాన్ని ఆక్స్‌ఫర్డు బాధితుల సహాయ సంఘానికి విరాళముగా "ఇస్కో" అనే బ్రిటిష్ సంస్థ ఇచ్చింది.

700 మంది పిల్లలను ఒకసంవత్సరం పోషించడానికి ఈ పదార్థాలు సరిపోతవి. ఒక డబ్బాలోని ఆహారము ఒకసారికి సరిపోతుందికనుక ఒకసారితినగా మిగిలేఆహారం ఉష్ణదేశాలలో చెడిపోయే ప్రమాదం లేదు.

నేటి రాత్రి

కడుపుబ్బ నవ్వించే కమ్మని హాస్యరస గాథాచిత్రం

జోహర్ ఫిల్మ్స్ వారి:

జోహర్, మహమూద్ నటించిన

గోవా

JOHAR MEHMOOD IN



తా: మహమూద్, ఐ.యస్. జోహర్, సిమి, సోనియా సహాని.

దర్శకత్వం: ఐ. యస్. జోహర్

సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

రాయల్-హైదరాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30

అంజలి-సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: 11-30, 3-15, 6-30, 9-30

ముందుగా మీ సీట్లు బుక్ చేసుకోండి:

రాయల్: ఉ॥ 11-0 నుండి 2-0 గం॥

అంజలి: ఉ॥ 10 నుండి 1గం. మరియు 2 నుండి 6 వరకు.

రెండు థియేటర్లలో స్త్రీలకు ప్రత్యేక వసతి కలదు.

మరియు

అప్సరా హబీబ్ చిత్రలేఖ

పరంగాబాద్ నాందేడ్ బీదర్

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

21వ వారం

వి. శాంతారామ్స్:

గీత్ గాయా పత్థరోనే

(తస్టుమన్ కలర్)

తా॥ రాజశ్రీ శాంతారాం, జితేంద్ర, భారతి, సురేంద్ర. కె. దాటి.

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30

—విజయ రిలీజ్.

23 వ సంయుక్త వారం

రామదాసు

రీగల్-హైదరాబాద్

ఆటలు: 1-30, 6-00, 9-00 గం॥

10వ వారం

అనుపమ ఫిల్మ్స్ వారి:

ఉయ్యాల జంపాల

తా: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, చలం, సూర్యకాంతం, రమణారెడ్డి, మీనాకుమారి.

అమర్-చిక్కలగూడ

ఆటలు: 2-30, 6-15, 9-30

మరియు

ప్రకాశ్-నిజామాబాద్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

నేడు

ఉ॥ 10-30కు ప్రత్యేక ఆట:

ఇంటి గుట్టు

(కొత్త ప్రింటు)

తా: యస్. టి. రామారావు, సావిత్రి, రేలంగి, అక్కినేని నాగేశ్వరరావు.

సాగర్-హైదరాబాద్

6వ సంయుక్త వారం

విజయాస్:

గుండమ్మ కథ

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున.

నిర్మాత: నాగిరెడ్డి, చక్రపాణి.

దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి. ఏ.

అశోక్-హైదరాబాద్ రాజధాత్-ముషీరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

సుందర్-ఖమ్మంమెట్ కృష్ణా-సూర్యాపేట

—విజయ రిలీజ్.

నేడే చూడండి! రోజూ 3 ఆటలు!!

అశోక్ మూవీస్.....

సుమంగళి

దర్శకత్వం- ఆదుర్తి

హైదరాబాద్- దీపక్‌లో

నేటి రాత్రి నేటి రాత్రి

అన్నపూర్ణా వారి:

దొంగ రాముడు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, జమున, కీ॥ శే॥ అర్. నాగేశ్వరరావు, జగ్గయ్య, రేలంగి.

దర్శకుడు: కె. వి. రెడ్డి (బి. ఎస్సి. ఆనర్స్)

నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఏ.

సంగీతం: పెండ్యాల

అజంతా-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ.

నేడే చూడండి నేడే చూడండి

అత్యద్భుత సాహసకృత్యములతో నిండిన చిత్రం

జూపిటర్ ప్రొడక్షన్స్: మనోహర (తెలుగు)

తా: శివాజీగణేశన్, కన్నాంబ, గిరిజ.

దర్శకత్వం: ఎల్. వి. ప్రసాద్

రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

(Jyoti)

6వ సంయుక్త వారం

నటరాజ ప్రొడ్యూస్:

* గజల్ *

తా॥ మీనాకుమారి, సునీల్ దత్, రహమాన్, రాజేంద్రనాథ్, నజీమ, పృథ్వీరాజ్.

దర్శకుడు: వేద్ మదన్ సంగీతం: మదన్ మోహన్

జమ్‌ఖుడ్-హైదరాబాద్ మినర్వా-సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

—కపూర్‌చంద్ బదర్స్ రిలీజ్

14 వ సంయుక్త వారం

కుటుంబ సమగ్రతను అవగాహన చేసుకొనే హృదయమే ఇల్లాలికి సౌందర్యం.

శ్రీ వాణీ ఫిల్మ్స్ వారి:

నాదీ ఆడజన్మే

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, జమున, ఎస్. వి. రంగారావు, హర్‌నాథ్, ఛాయాదేవి, పెరుమాళ్లు, రమణారెడ్డి

కమల్-హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రామా-వరంగల్. నాగేశ్వర్-కొత్తగూడెం.

—మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్.

పురజనుల కోరికపై మరొకసారి

19-3-65 నుండి మ్యాటినీలో గొప్ప విడుదల

అజంతా - సికింద్రాబాద్ లో

26 వారాలు నిళాబాంధ్ర ప్రేక్షకులను సమ్మోహితులనుచేసి విజయవంతముగా నడిచి, అఖిల భారత డిరెక్టరీయ యోగ్యతా పత్రమును పొంది, జకార్తాలో జరిగిన ఆఫ్రో ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్ లో బహుమతులందుకొన్న రాజ్యం పిక్చర్స్ వారి:

రాజ్యం పిక్చర్స్...

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, ఎస్. వి. రంగారావు, రేలంగి, ఎల్. విజయలక్ష్మి.

దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి. ఏ.

గీత పనివారల సహకార సంఘాలకు మరో 5 లక్షలు

(మొదటి పేజీ తరువాయి)

గీత పనివారల సహకార సంఘాలకు ఇంకో అయిదు లక్షలు ఖర్చుచేయబడుతవి.

సహకార శాఖ పద్దును మంత్రి ప్రవేశ పెడుతూ మూడవ పణాళికా రంభంనాటికి 38 లక్షల మంది సభ్యులలో, రు. 130 కోట్ల నిర్వహణమూలధనంతో 24,856 సహకార సంఘాలు పని చేస్తూండగా అవి 1964 - 65 ఆఖరునాటికి 39 లక్షల మంది సభ్యులలోను రు. 200 కోట్ల మూలధనములోను, 30 వేల సంఘాలు పని చేస్తున్నాయని వివరించారు.

నాలుగవ ప్రణాళిక ఆఖరు అయ్యేసరికి వ్యవసాయ పరపతి అవసరాలను కనీసం 50 శాతంవరకైనా తీర్చాలనేదే తమఆశయమని తెలియజేశారు.

వ్యవసాయ రంగంలో స్వల్పకాలిక మధ్యకాలిక ఋణాలు వచ్చేసంవత్సరం ఆఖరుకు 80 కోట్లకు పెంచాలని తమ లక్ష్యమని చెపుతూ, మన మొత్తము అవసరాలు రు 200 కోట్లని మంత్రి అంచనా వేశారు.

సహకార పరపతిని అభివృద్ధి చేయటానికిగాను ఎక్కువ కేంద్ర సహకార బ్యాంకుల వాటా మూలధనానికిచెల్లింపు చేయటానికిగాను వ్యవసాయ కార్యాల కోసం ఇచ్చే దీర్ఘకాలిక ఋణాలకు చెందిన జాతీయ నిధి నుండి అప్పుగా రు. 75 లక్షలను మంజూరు చేయాల్సిందిగా రిజర్వు బ్యాంకును కోరాలనేతమ సంకల్పమని మంత్రి తెలియజేశారు.

ప్రాథమిక తనఖా బ్యాంకులకు 30-6-64 నాటికి రావలసి వున్నఅప్పు మొత్తం 15 కోట్ల రూపాయలని మంత్రి తెలియజేశారు.

కె. సి. కెనాలు, కడం, నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతాల నిండా భూములను సేద్యార్హం చేయటానికి భూమి తనఖా బ్యాంకులు 1071 లక్షల రూపాయల మొత్తాన్ని అందచేయటానికి కృషి చేయాలని మరో 10 చిన్న ప్రాజెక్టుల కింద మామిడి, కొబ్బరి తోటలు పెంచటానికి దీర్ఘకాలిక ఋణాలను ఇచ్చే విషయం అగ్రికల్చరల్ రిఫైనాన్సు కార్పొరేషన్ పరిశీలిస్తుందని చెల్లడించారు.

మార్కెటింగు, ప్రాసెసింగు విషయాలను గురించి మంత్రి ప్రస్తావిస్తూ సహకారమార్కెటింగు అభివృద్ధికోసం వచ్చే ఆర్థిక సంవత్సరంలో మార్కెటింగు సంఘాలు తమ స్వంత నిధులను పెంపొందించుకొనే నిమిత్తం 2 లక్షల ప్రభుత్వ వాటా మూలధనాన్ని, నాలుగు ప్రాసెసింగు యూనిట్లు నెలకొల్పే నిమిత్తం 8.25 లక్షల వాటా మూలధనాన్ని ఇవ్వటానికి సంకల్పించబడిందన్నారు.

భూమిలేని బీద వ్యవసాయ కూలీలతో కూడిన సహకార సంఘాలకు 1965 - 66 లో పదివేల రూపాయలు వాటాధనం క్రింద సహాయము చేయటానికి నిశ్చయించామని తెలిపారు.

చర్చ ప్రారంభం

సహకారపద్దుపై చర్చను శ్రీ పి. విరమణ (కమ్యూ) ప్రారంభిస్తూ ప్రస్తుత పరిపాలనా వ్యవస్థ పేదవాడికి అనుకూలముగా లేనందు ఈ రంగములో కూడా అదే అన్యాయం పేదవానికి జరుగుతోంద అన్నారు. ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాల చట్టాలను సమన్వయం చేసిన తర్వాత కూడా ఎన్ని కలు అపసవ్యంగాజరుగుతున్నాయని కాబట్టి ఈ అనుభవం తరువాతనైనా చట్టాన్ని సవరించాల్సిన అవసరము వుందని చెప్పారు.

అన్ని శాఖల్లోనూ వికేంద్రీకరణ జరుగుతూంటే ఈ శాఖలో కేంద్రీకరణ జరుగుతోందని ఆరోపించారు. సహకార సంస్థలకు స్వతంత్రము యివ్వకుండా ప్రభుత్వం జోక్యము కలుగచేసుకోవటానికి రూల్సులో మార్పు చేయటము సరికాదని వాదించారు.

ఎరువులు సొసయిటీ ద్వారా ఇవ్వటములో ఆలస్యము జరుగుతోందని చెప్పారు. ఎమ్. రాగారెడ్డి (కాం) గ్రామస్థాయిలో వున్న వ్యవసాయ పరపతి సంఘాలకు యెక్కువ ప్రాముఖ్యము యివ్వాల్సిందని అర్థించారు. ఆహారోత్పత్తి అధికము చేయాల్సిన ఈపరిస్థితుల్లో రైతులకు యెక్కువ అప్పులివ్వాల్సిన ప్రాధాన్యతను గమనించాలని కోరారు.

ఆయన ఇంకా మాట్లాడుతూండగా సభ సోమవారానికి వాయిదా పడింది.

స్కూలరు షిప్పులు

(మొదటి పేజీతరువాయి)

తీయ పోస్టు గ్రాడ్యుయేటు వైద్య విద్యా సంస్థలు నెలకొల్పదలచాగని కూడా చెప్పారు.

ఇటీవలి సంవత్సరాలలో వైద్య కళాశాలలు ఎక్కువగా నెలకొల్పబడడంతో అధ్యాపకులకొరత ఏర్పడినదనీ తృతీయ ప్రణాళికాంతానికి వైద్య అధ్యాపకులు 4,400 మంది తక్కువ కాగలరనీ, కిందటి సంవత్సరము 74 కళాశాలల నుంచి వచ్చిన సమాచారం బట్టి 7367 అధ్యాపక పదవులు మంజూరుచేయగా 1622 మందిని మాత్రం నియమించడం జరిగినదని చెప్పారు. చాలా వైద్య కళాశాలలలోనిసిబ్బందీ సంఖ్య అనుమతి పొందిన సంఖ్యలో సగం మాత్రమే వున్నారనీ, చతుర్థ ప్రణాళికా కాలంలో మరో 80 వైద్య కళాశాలలు నెలకొల్ప నున్నందున వాటికి 8780 మంది అధ్యాపకులు అవసరం కాగలదన్నారు.

త్రాగడానికి మంచినీరు సరఫరా పథకాలకు తృతీయ ప్రణాళికలో మంజూరు చేసిన రు. 16.38 కోట్లు పూర్తిగా వినియోగించుకోగలదనీ యిప్పటికి 675 కొత్త పథకాలు మంజూరయినవనీ ఆమె అన్నారు.

గ్రామ నీటి సరఫరా పథకాలకు చతుర్థ ప్రణాళికలో రు. 12వ కోట్లు కేటాయించగలదనీ, జరుగవలసిన భారీ కృషి దృష్ట్యా, ప్రణాళికలో కేటాయించిన రు. 340 కోట్లు సరిపోవనీ, ప్రజలు కూడా ఆ ఖర్చు పంచుకోవాలనీ, అందుకోసము చట్టరీత్యా మంచినీరు, మురుగునీటి వ్యవహారాల సంస్థలను నెలకొల్పాలనీ, ఆ సంస్థలు నగరాలలోని స్థానిక స్వపరిపాలనా సంస్థలకూ లాభం, నష్టం లేకుండా మంచినీరు విక్రయించగలదనీఆమె చెప్పారు.

వ్యవసాయ విజ్ఞానం:

మార్చి మాసానికి రైతులకు సూచన

ఆకురంగు లేక ఆకుపచ్చగా మారిన మొక్కలకు క్రమే మొదటి విరుపునకు రెండు మూడు రోజులు ముందుగా గాని, పూబంతి మీద ఒకటి రెండు పూవులు పూసిన తరువాతగాని మొక్కను కదిలించకుండా నేతితోగాని శుభ్రమైన పదును కత్తితోగాని తలను (పూబంతిని) త్రుంచివేయవలెను.

తల విరిచిన వెంటనే చిన్నకుచెతో కొబ్బరి నూనెను పై ఐదారు ఆకుల మూలములలో పిలకలు పుట్టుచోటనుండే విసిరిచిన ఆకు మొగ్గల మీద వేయాలి. కొబ్బరి నూనె వేయుటవలన ఈ మొగ్గలు అణగిపోయి, పిలకలు పుట్టవు. అప్పుడే తలలు త్రుంచుటవలన వచ్చే పూర్తి లాభమును పొందవచ్చును. ఆ విధముగా చేయనియెడల పై ఆకుల మూలములలో నుండి పిలకలు బయలుదేరుతు చేవుండి ఆకు మొక్క నాణ్యత తగ్గుతుంది.

పొగ తోటలు

మార్చి నెలాఖరుకు లంక పొగాకు కోతకు సిద్ధముగా వుంటుంది. ఆకు ఎక్కువగా పండకమునుపే కోత కోయాలి.

గుంటూరులోని సిగరెట్టు పొగాకు ఉప-పరిశోధన స్థానములోను, రాజమండ్రిలోని కేంద్ర పొగాకు పరిశోధన స్థానములోను జరిపిన పరిశోధనల ఫలితముగా తేలినదేమనగా సరియైన పద్ధతిలో పొగ మొక్కల తలను (పూబంతిని) త్రుంచి, పిలకలను అణచినట్లయితే ఆకులకు బరువుపెచ్చి, పై ఆకులు ఎక్కువ ఏపుగా పెరిగి, దిగుబడి నూటికి 10 పాళ్ళవరకూ హెచ్చింది. తల త్రుంచుటవలన మంచి గ్రేడు ఆకు తగ్గలేదు సరికదా హెచ్చినది.

మొదటి విరుపు సమయమునఆకులు కారు పచ్చగా వున్న మొక్కలకు తల త్రుంచరాదు సీతాఫలపు రెగులు వున్న మొక్కలను తాకుట గాని, తల త్రుంచుట గాని చేయరాదు.

చెరకు నాట్లు

చెరకు గడలను రసం తీయడానికి కొట్టి, తరువాత వంటకు విత్తనాన్ని సిద్ధం చేసి, నాటడం ఆలస్యమయితే విత్తనం మొలకెత్తడం ఆలస్యమవుతుంది. అయితే, ఆ విధముగా వదలిన విత్తనాన్ని సుమారు 8 లేక 4 గంటల సేపు నీటిలోనాననిచ్చి నాటినట్లయితే అవి తాజా విత్తనము కంటె బాగా మొలకెత్తుతాయి. ఈవిషయంలోనే భారత ఇక్షు పరిశోధనా సంస్థ నిపుణులు చెల్లడి చేశారు. ఆలస్యంగా చెరకు విత్తనాన్ని నాటవలసి వస్తే రైతులు ఈ పద్ధతిని లాభదాయకంగా అవలంబించవచ్చును.

ఆ తరువాత 10 రోజులు గడచిన వెనుక కలుపుమొక్కలను నిర్మూలించే రసాయనిక ఔషధాన్ని పిచికారీ చేసినట్లయితే చెరకు దిగుబడి నూటికి 25 వంతులకు పైగా యెక్కువ చేయవచ్చును. కలుపు మొక్కలను నిర్మూలించిన తరువాత మధ్యపైపాటు చేయవలసి వుంటుంది.

చెరకు తోటకు సరియైన సమయములో, తగిన పద్ధతిని నీరు పెట్టినట్లు అయితే పంట దిగుబడి హెచ్చడమే కాకుండా, చక్కెర దిగుబడి కూడా యెక్కువ అవుతుంది. చెరకు నాటిన ప్పటినుంచి ప్రతి 15 - 20 రోజుల కొక పర్యాయం నీరు పెట్టాలి.

అరటి తోటలు

వేసవికాలం సమీపిస్తూంది. అరటి తోటలకు 5 - 7 రోజుల కొక పర్యాయం నీరు పెట్టుతూండాలి. ఏడెనిమిది పర్యాయములు తోటకు నీరు పెట్టిన తరువాత తోటనుచేతితో త్రవ్వాలి. నేలగట్టిపడినప్పుడల్లా ఈ విధముగా త్రవ్వడం మంచిది. అరటి మొక్కలచుట్టూ త్రవ్వేటప్పుడు అరటి మొక్కలదుపు పైకనిపించకుండా జాగ్రత్తగా త్రవ్వాలి. అరటిచెట్టు పువ్వువేసేసరకు పిలకలను తీసివేయాలి. అరటిమొక్క పువ్వు వేసేటప్పుడు ఒక పిలకను, గెలను కొట్టేటప్పుడు ఒక పిలకను పెరగనియాలి. దక్షిణదిశకు గెలవేసినట్లయితే, వేసవిలో ఎండదెబ్బ గెలకు తగులకుండా చొరుగును చుట్టాలి. అదేవిధముగా వేసవిలో లోదెకు ఎండదెబ్బతగులకుండా చెట్టుకు ఎండు ఆకులను వుంచడము ఎంతో మంచిది. వీటిని వర్షములు ప్రారంభించిన తరువాత తొలగించవచ్చును.

(మొదటి పేజీ తరువాయి)

ఆతని వయస్సు, గుర్తులు చనిపోవడానికి ఎన్నిరోజులకు ముందు మద్రాసులో చికిత్సపొందారు మొదలగువివరాలన్నీ ప్రభుత్వమేమైనా సమీకరించినదా అని శ్రీ చలపతిరావు ఆడుగగా 1963 ఆగస్టులో అతను మద్రాసులో చికిత్స పొందినట్లు మంత్రి తెలిపారు.

కాకినాడ నుండి బయల్దేరటానికి ముందు అతను ఏ సహకార సంస్థ లెక్కలు తనిఖీ చేశారో ఏ లోపాలు పట్టుకున్నారో ఆ విషయంలో ఏచర్యగైకొనబడినదీ మొదలైన భోగట్టా కావాలని ప్రతిపక్షనాయకుడు శ్రీ పిల్లలమర్రి కోరగా ఆ సమాచారము అంతా తమవద్ద సిద్ధంగాలేదని మంత్రి తెలిపారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మళ్ళీ లేచి అనుబంధ ప్రశ్నలకు పూనుకొనగా సభాధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి కలుగజేసుకొని "అనవసరమైన అధికారి చాలా ఖచ్చితమైనమనిషిగా ప్రతీతికలవారనీ ఏవో లెక్కలు తనిఖీచేస్తూ కొన్ని లోపాలు పట్టుకొనటమువల్ల అతను పరిమార్చబడినాడనీ శ్రీ వావిలాలవాదన దానికి ప్రభుత్వం వారి జవాబేమిటి?" అన్నారు

సభ్యుల ప్రశ్నల పరంపరకు సూటిగా సమాధానాలు చెప్పలేక తడముకొంటూ హోంమంత్రి జవాబులిస్తుండగా ఈ దశలో ముఖ్యమంత్రి కలుగజేసుకొని అవసరమైతే మరికొన్ని వివరాలు తెప్పించుకొని 16వ తేదీన సభ్యులకు అవసరమైన సమాచారం అందించగలమని అన్నారు.

ఎంతోకాలం నుండి ఎదురు చూస్తున్న చిత్రం

త్వరలో నగరానికిరానున్నది

భవ్ దీప్ ఫిల్మ్స్

'చా చా చా'

రచన, నిర్మాణం, దర్శకత్వం: చంద్రశేఖర్.

సంగీతం: ఎఫ్ బాల్ ఖురేషి.

పాటలు - భారత్ వ్యాస్, మఖ్ దూమ్ మొహియుద్దీన్, నీరాజ్.

తా: చంద్రశేఖర్, హెలెన్, ఓ. పి. రల్హన్, జేలాలోప్, ఇఫ్ తఖార్, టున్ టున్, మదన్ పురి, ఓంప్రకాష్.

రాబోవు మార్పు:

దిల్షాద్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

-దిల్షాద్ రిలీజ్.

మీ డిపాజిట్లను అభివృద్ధి చేయండి!

దిగువ ప్రకారం డిపాజిట్లపై వడ్డీ యివ్వబడును

21 రోజులు అంతకుపైన అయితే 6 నెలలలోపు సంవత్సరానికి	రు. 5.25%
6 మాసములు అంతకుపైన అయితే సంవత్సరంలోపు	రు. 5.75%
1 సంవత్సరం అంతకుపైన అయితే 2 సం॥ లోపు	రు. 6.25%
2 సంవత్సరములు అంతకుపైన అయితే 3 సం॥ లోపు	రు. 6.50%
3 సంవత్సరములు అంతకుపైన అయితే 4 సం॥ లోపు	రు. 6.75%
4 సంవత్సరములు అంతకుపైన అయితే 5 సం॥ లోపు	రు. 7.00%
5 సంవత్సరములు అంతకుపైన అయితే 7½ సం॥ లోపు	రు. 7.50%
7½ సంవత్సరములు అంతకుపైన	రు. 7.75%

సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లపై సంవత్సరానికి 4.25% వడ్డీ యివ్వబడును

మా ఆఫీసులలో ఎక్కడైన సంప్రదించండి.

ది వైశ్య బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు - బెంగుళూరు-2.

ఆహ్లాదకరమైన ఆంధ్ర మాంసాహార భోజనమునకు దయచేయండి:

బసంత్ హోటల్

అజంతా కూల్ డ్రింక్స్ మేడపైన

రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

4వ సంయుక్త వారం

రాచరికపు పరిపాలనా మర్యాదలు విధానాలను సరిదిద్దడానికి జన్మించిన ఆ మంగమ్మ వివాహోదంతంతో మీరుమెచ్చే ఉత్తమ వినోదానికి కాణాచి అయిన చిత్రం.

తా: ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజనాల, రాజశ్రీ.

బసంత్ - హైదరాబాద్ నటరాజ్ - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

రెండు థియేటర్లలో ఆటలసమయములలో హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

మరియు రాజరాజేశ్వరి-వరంగల్ మోహన్-నిజామాబాద్

వెంకటలక్ష్మి-ఖమ్మం నరసింహాటాకీస్-నాగార్జునసాగర్

19-3-65 ఉ॥ 10-30 ఆటతో విడుదల



చందమామవారి

దొరికితే దొంగలు

దర్శకత్వం: పి. సుబ్రహ్మణ్యం సంగీతం: రాజేశ్వరరావు

N.T. రామారావు, జమున, రాజశ్రీ, రాజనాల, గుమ్మడి, రమణారెడ్డి, నవయుగ...

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — రామా వరంగల్

Edited Pri tedand Published by N. Narothama Reddy M. A. for the Golkonda Publication Ltd. Golkonda Printing Press Hyderabad (A. P.)

నేత్ర వైద్యం నిమిత్తం రాష్ట్రపతి లండన్ ప్రయాణం రేపే

న్యూఢిల్లీ, మార్చి 18

నేత్రవైద్య నిమిత్తం రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ సోమవారం రాత్రి రైలుదేరి లండన్ వెళ్తారు. ఆయన లండన్ లో నెలరోజులుంటారు.

మంగళవారంనాడు ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ ఈవ్యవధిలో రాష్ట్రపతి కార్యక్రమాల్ని నిర్వహించడానికై ప్రమాణస్వీకారంచేస్తారు.

ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నిన్న రాష్ట్రపతిని కలిసి 45 నిమిషాల పాటు ముచ్చటించారు. నిన్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ కూడా ఆయనను కలిశారు.

నేడే చూడండి!

మాధవి పిక్చర్స్

పాండవ వనవాసము

దర్శకత్వం K. కామేశ్వరరావు. నిర్మాత: A. S. R. ఆంజనేయులు

సంగీతం: ఘంటసాల.

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, లింగమూర్తి, ప్రభాకర్ రెడ్డి, ఎల్. విజయలక్ష్మి, సంధ్య.

సాగర్ ప్యారడైజ్

హైద్రాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు

మరియు లక్ష్మి వరంగల్ అశోక్ నిజామాబాద్ శ్రీనివాసమహాల్ ఖమ్మంమెట్

—వాణీ రిలీజ్.